# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

http://www.tfas.net http://www.TeluguJyothi.com November – December 2012

## Thank You! ... Thank You! ... Thank You!

To all writers who contributed articles, stories, poems, and cover pictures in 2012

Annadanam Akhila
Bhairavabhatla Kameswararao
Bharatam Srimannarayana
Bhavaraju Bharati
Bhamidipati Aparajita
Bhamidipati Kameswari
Chakalakonda Ramakantharao
Chintapalli Girija Sankar
Dasika Syamaladevi
Dupati Seshukumaracharulu
Gavarasana Satyanarayana
Gullapalli Anupama
Jonnalagadda Syamala
Kalluri Syamala
Kasinadhuni Radha
Komaravolu Saroja
Mukunda Ramarao
Nedunuri Ramadevi
Nidadavolu Malathi
Nishigandha
Palaparthi Indrani
Peri Diwakar
Peri Neehar
Vaidehi Sasidhar
Sonti Saradapurna
Tammineni Yadukula Bhushan
Tenneti Sudhadevi
Tummuri Ramamohanarao
Vakkalagadda Padmaja
Vemuri Krishnamohan
Vemuri Venkata Ramanadham
Jhansi Yelamanchi
Yeluripati Anjaneya Sarma
Yeluripati Aparna

**Cover Page Artists:** Turaga Chalam, Kameswari Bhamidipati

To all donors who sponsored advertisements:

**Auto:**
RDS Service Center

**Dental:**
Dental Illuminations
Esthetic Dental Care
Raritan Valley Orthodentics

**Law:** Jenetha Kancharla

**Medical:**
Internal Medicine Group
Plainsboro Princeton Medical Assoc.
Ravi Chennapragada
Subrahmanyam Ganti
Livinston Pediatrics
Gastromed Healthcare
Simhadri Gupta
Gauthami Rao

**Accounting:**
Balachandar Jayaraman

**Financial:**
Venkaiah Dama
George Joseph (MetLife)

**Realtors:**
Asha Vikuntam (Century21)
ERA: Anand & Rao Team
Rajagopal Kanukollu (Century21)
Roopa Nampally (Weichert Realtors)

**Dance:** Siddhendra Kuchipudi Art Academy

**Travel:** Shanthi Travel

**Jewelry:** SONA Jewelers

**Home improvement:** Cosmic Stone & Tile

**Indian food/catering:** Suma Foods

**To those who typed articles:** Dasika Rao, Bharati Bhavaraju, Radha Kasinadhuni, Vaidehi Sasidhar and all writers who typed their own articles!

**For producing softcopy:** Diwakar Peri

**For managing online Telugu Jyothi:** Anantha Sudhaker Uppala, Satya Nemana

**For Editing Telugu Jyothi** Murty Bhavaraju

# DENTISTRY FOR THE ENTIRE FAMILY

Member of ADA, NJDA & AEGD

## DENTAL ILLUMINATIONS

### Madhavi V. Kadiyala DDS & Associates

### General and Cosmetic Dentistry

- Digital Radiography X-Ray with Less Radiation
- Oral Hygiene, Sealants. Fluoride
- Bonding, Porcelain Veneers & Lumineers
- Teeth Whitening
- Periodontal Treatment
- One Visit Root Canals
- Metal Filling Replaced with White Restorations
- Surgical & Non Surgical Extractions
- Porcelain Crowns, Bridges & Complete Dentures

**Walk-ins & New Patients Welcome Most Insurance Plans Accepted**

**Please Call For Appointments at Two Convenient Locations**

660 Princeton Meadows
Shopping Center,
Plainsboro Road
**Plainsboro, NJ 08536**
609-275-9688

Hopewell Crossing
800 K Denow Road
(Next to Stop & Shop)
**Pennington, NJ 08534**
609-303-0571

# PLAINSBORO PRINCETON MEDICAL ASSOC.

**Dr. Aruna Chakrala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Sureka Reddy, MD**
BOARD CERTIFIED FAMILY MEDICINE

**Dr. Sangeeta Buddala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Pramila Veera Swamy, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

***OPEN 7 DAYS A WEEK!***

Blood Draws • 2D Echo Cardiograms • EKG • All Immunization Including Travel Vaccines • Minor Skin Procedures Including Wart Removals, ***LASER SERVICES,*** Dietician, Diabetic Management, Joint Injections, Pap Smears

666 Plainsboro Road, Suite 1020 • Plainsboro, NJ 08536

***CALL TODAY 609-799-5000***

**OFFICE HOURS: MON-FRI 8AM-8PM, SAT & SUN 8AM-2PM**
**LANGUAGES: ENGLISH, TELUGU, HINDI, MARATHI, SPANISH**
**AGE GROUPS : 8 YEARS & ABOVE**

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

54 Erie Ave, Rockaway, NJ 07866

# తెలుగు జ్యోతి

**సంపుటి**: 29 **సంచిక:** 6

**నవంబర్ – డిసెంబర్** 2012



**Board of Trustees**
**April 2012 – March 2014**

**President**
***Manju Bhargava***
54 Erie Ave
Rockaway, NJ 07866
(973) 983-0596
president@tfas.net

**Vice-President**
***N. Manohar Rao***
5804 Schindler Dr. South
Monmouth Jct. NJ 08852
(732) 208-4389
vicepresident@tfas.net

**Secretary**
***Srinivasarao Gandi***
208 Margaret Ct.
South Plainfield, NJ 07080
(732) 221-8017
secretary@tfas.net

**Treasurer**
***Suresh Makam***
13 Alexis Lane
Edison, NJ 08820
(732) 494-1370
treasurer@tfas.net

**Annual Events**
***Bindu Madiraju***
(732) 609-1836
events@tfas.net

**Youth Services**
***Kanaka Tatikola***
(908) 720-5050
youth@tfas.net

**Membership Services**
***Vasant Naidu Tanna***
(732) 319-8155
membership@tfas.net

**IT Services**
***Satya Nemana***
(732) 762-7104
info@tfas.net

**Community Affairs**
***Ramesh Chandra***
(732) 900-2109
community@tfas.net

**Advisors**
***Dr. Murty Bhavaraju***
***Mr. Damodar Gedala***
***Dr. Suneetha Kanumuri***

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Murty P. Bhavaraju**, Phone (908) 252-9434

Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807 or murty.bhavaraju@gmail.com
**Associate Editors: Anantha Sudhaker Uppala; Diwakar Peri** - Production Support; **Radha Kasinadhuni** - Essays & Community News; **Syamaladevi Dasika** - Stories; **Dr. Vaidehi Sasidhar** – Poems.
**Kanaka Tatikola** and **Manohar Rao** representing TFAS Board of Trustees.


## మా మాట

మన జీవనంలో మరో సంవత్సరం గడచిపోయింది. వెనక్కి తిరిగి చూసుకుంటే మీ మీ జీవితాల్లో ఏదో సాధించిన తృప్తి ఉందని తెలుగు జ్యోతి ఆశిస్తోంది. వచ్చే సంవత్సరానికి తగిన ప్రణాళికలు, నిర్ణయాలు జరుగుతున్నాయని ఆశిస్తున్నాం. ఇందులో తెలుగు జ్యోతికి మీ అభిప్రాయాల్ని మీ స్వంత రచనల్ని పంపించడం, తద్వారా తెలుగు భాషా వికాసానికి తోడ్పడటం వంటి వాటికీ చోటు వుంటుందని ఆశిస్తున్నాం. యునైటెడ్ నేషన్స్ అంచనా ప్రకారం భవిష్యత్తులో కనుమరుగవబోయే భాషల్లో తెలుగు భాష ఒకటి. ఇది మనకందరికీ బాధ కలిగించే విషయం. ఈ విషయంలో అందరూ తగిన శ్రద్ధ తీసుకోవాలి. మన పిల్లలకి తెలుగు భాష నేర్పడం, తెలుగు సంస్థలు జరిపే తెలుగు పండుగల్లో , వుత్సవాల్లో పాల్గొనడం, తెలుగు పుస్తకాలూ కొని చదివి, చదివించి తద్వారా తెలుగు భాష, సంస్కృతీ నాలుగు కాలాలపాటు మనగలిగే లా ప్రయత్నించడం మన విధి. రాబోయే కొత్త సంవత్సరంలో ఈ విషయానికి తగిన ప్రాధాన్యం ఇస్తారని తెలుగు జ్యోతి ఆశిస్తోంది. ఈ నెల తెలుగు జ్యోతిలో అతివేగంగా పోయే రైళ్ళు (Bullet Trains) గురించి డా. గవరసాన గారి వ్యాసం భారత దేశం వంటి వృద్ధి చెందుతున్న దేశాల్లో ఈ రకమయిన ప్రాజెక్టుల రూప కల్పన గురించి కొత్త ఆలోచనలను అందిస్తుంది. ఓ హెన్రీ కథలని గుర్తుతెచ్చే రచన చింతపల్లి గిరిజా శంకర్ గారి రచన "పాపం పీటర్". అమెరికాలో తెలుగు సాహిత్యం గురించిన ధారావాహిక పరిశోధక వ్యాసం, డా. తన్నీరు కళ్యాణ్ కుమార్ గారి రచన ఈ సంచికలో ప్రారంభమయింది. ఇందులో అమెరికాలో తెలుగు సాహిత్యపు తీరు తెన్నులు, పత్రికలపాత్ర వగైరా అంశాల గురించి కూలంకషంగా చర్చ జరుగుతుంది. ఇంకా అధికారాన్ని భరించడం తలనొప్పే అయినా రాజకీయ నాయకులు దీన్ని ఎందుకు ఆశిస్తారన్న విషయం పై వేమూరి వారి కలం మెరపులు, అసలు కన్నా వడ్డీ ముద్దన్న దశిక శ్యామలాదేవి గారి రచన "మన వరాలు" ముద్దు ముచ్చట్లు, భైరవభట్ల, తెన్నేటి సుధ, కామేశ్వరి, ఝాన్సీగార్ల కవితలు, గురజాడ 150 వ జయంతి వుత్సవాలపై భావరాజు భారతిగారి నివేదిక ఈనెల తెలుగు జ్యోతి వెలుగులు . ఇవన్నీ మీరందరూ తప్పక చదివి, నలుగురి తో చదివించి మీ అభిప్రాయాల్ని మాతో పంచుకుంటారని ఆశిస్తున్నాం. భవదీయుడు - దివాకర్

## విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| TFAS President's Message | 5 |
| జగన్నాథ పండిత రాయలు - దివాకర్ పేరి | 5 |
| TFAS competations winners | 6 |
| మెరపులు - వేమూరి వేంకట రామనాథం | 8 |
| మన వరాలు - శ్యామలా దేవి దశిక | 11 |
| తండ్రి ప్రేమ - భమిడిపాటి కామేశ్వరి | 13 |
| భక్తి - మోక్షసాధనం - భారతం శ్రీమన్నారాయణ | 15 |
| స్నేహ వాసంతిక - భైరవభట్ల కామేశ్వరరావు | 21 |
| తెలుగు తల్లి - సుధ తెన్నేటి | 21 |
| అమ్మకు బహుమాన హారం - ఝాన్సీ యలమంచి | 23 |
| పాపం పీటర్ - డా. చింతపల్లి గిరిజాశంకర్ | 24 |
| శ్రీ గురజాడ వేంకటఅప్పారావు - భావరాజు భారతి | 27 |
| మరో ప్రపంచం - వేమూరి కృష్ణ మోహన్ | 28 |
| అతి వేగంగా పోయే రైళ్ళు - డా. గవరసాన సత్యనారాయణ | 29 |
| అమెరికాలో తెలుగు సాహిత్యం - డా . టి. కళ్యాణ్ కుమార్ | 34 |


**Cover: తెలుగు జ్యోతి కిరణాలు 2012**


The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.



Stephen R. Shapiro, MD



Lawrence S. Kluger, MD



Jeffrey S. Unger, MD



Surya P. Irakam MD
FACP, FACG



Robert S. Wiesen, MD

# Gastromed Healthcare, P.A.

Excellence in Gastroenterology

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

**www.gastromedhealthcare.com**

**Gastromed@aol.com**

286 East Main Street, Somerville, NJ
**(908) 231-1999**

515 Church Street, Bound Brook, NJ
**(732) 356-0420**

203 Towne Center Dr., Hillsborough, NJ
**(908) 359-1639**

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
**(732) 339-8810**



Dear Friends and TFAS Members, మీ అందరికి దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు. TFAS executive committee hopes that all the members, friends and their loved ones are safe in the aftermath of Historic hurricane Sandy that hit the Tri-State area on October 29, 2012. "Deepavali Samabaralu" on November 10, 2012 at EBPAC Center was a grand success. Part of the proceeds from program will be dedicated to aid the relief support of victims of the hurricane Sandy. We also celebrated the occasion with the release of a souvenir. The online version is available on our web site at www.tfas.net. The program consisted of performances by Local talent, musical program by Super Singers Sri Krishna and Malavika, and variety entertainment by Tollywood anchor Udaya Bhanu. TFAS true to its tradition served delicious Andhra Bhojanam. As a special tribute to Mahakavi Gurujada Apparao on his 150th Anniversary, a literary session was held during our Deepavali Sambaralu. We trustees depend on so many individual and group volunteers to arrange a successful TFAS program. I congratulate the Souvenir Team for producing this attractive souvenir in a relatively short time. Any event or any programs will not be possible without the financial support from the donors, vendors, and souvenir advertisement sponsors. I along with the rest of the trustees thank you for your support and for attending this program and making it a grand success.

**Your TFAS President, Manju Bhargava**

## జగన్నాథ "పండిత రాయలు"

దివాకర్ పేరి, Dayton, NJ

అది సూర్యోదయాత్పూర్వ సమయం. అప్పుడే ఒక బ్రాహ్మణ పండితుడు ఆ సత్రం వరండా లో కూర్చుని సంధ్యావందనం, వేద పారాయణ పూర్తిచేసేడు. సత్రం బయట ఇద్దరు స్త్రీలు గొడవ పడుతున్నారు. క్రమంగా ఆ గొడవ పెరిగి పెద్దదయింది. జనం పోగయ్యారు. గొడవ సర్దడానికి ప్రయత్నించిన రాజభటుల ప్రయ త్నం వ్యర్ధమయింది. ఆ స్త్రీలు తమ మాట వినకపోవడంతో తప్పనిసరిగా వాళ్ళని రాజసమ్ముఖానికి తీసుకుపోయారు. అక్కడ మంత్రి గారు "మీ గొడవ ముందునుంచీ చూసిన వారెవ రయినా వున్నారా" అని వాళ్ళని అడిగారు. ఆ స్త్రీలు సత్రంలో వున్న బ్రాహ్మణ పండితుని గురించి విన్నవించారు. రాజభటులు అతన్ని కూడా రాజుగారి ఎదుట ప్రవేశ పెట్టేరు. ఆ ఆడవాళ్ళు మాట్లాడిన భాష ఉర్దూ. ఈ పండితుడేమో సంస్కృతాం ధ్రాలలో నిష్ణాతుడు, వేదాధ్యాయి, ఘనాపాఠీ. ఉర్దూ రాకపోయినా ఆ స్త్రీలు మాట్లాడినదంతా, ఒక్క క్షరం పొల్లుపోకుండా మంత్రిగారికి అప్పగించేసాడు. తద్వారా ధర్మం గెలిచింది. మంత్రి ద్వారా ఈ విషయం తెలిసిన మహారాజు ఆ బ్రాహ్మణ పండితుడి ధారణశక్తికి ఆశ్చర్యపోయాడు. తన పెద్ద కుమారుడికి గురువుగా, తన ఆస్థాన పండితుడిగా, సర్వా ధ్యక్షుడిగా నియమించి గౌరవించి అతనికి "పండిత రాజ" అన్న బిరుదాన్నిచ్చాడు. అది ఢిల్లీ మహానగరం. ఆ మహారాజు ఢిల్లీ పాదుషా "జహంగీరు". ఆ బ్రాహ్మణ వేదపండితుడే ఈ నాటి తూర్పుగోదావరిజిల్లా, అంబాజీపేట మండలంలో వున్న **ముంగండ** అగ్రహారీకుడైన తెలుగువాడు, జగన్నాథ "**పండిత రాయలు**".

తదుపరి కాలం లో జహంగీర్ పెద్ద కుమారుడైన దారా సాహు తమ ఆస్థాన పండితుడయిన జగన్నాథపండితరాయల వద్ద సంస్కృతాన్ని అభ్యసించి "సాగర సంగమం" అనే సంస్కృత కావ్యాన్ని రచించాడు. ఈ విషయాలన్నిటినీ ఆ నాటి ఆస్థాన వైద్యుడు, ఫ్రెంచ్ దేశీయుడు అయన "ఫ్రాంచెస్ బర్నిఫోరో" తన "ట్రావెల్ ఇన్ మొఘల్ ఎంపయిర్" అన్న గ్రంథంలో విపు లీకరించాడు.

మహా పండితుడయిన జగన్నాథ పండితుడు క్రీ.శ. 1560 ప్రాంతంలో భట్టు వేగినాటి బ్రాహ్మణ కుటుంబంలో , ఉపద్రష్ట వారింట పేరిభట్టు, మహాలక్ష్మి దంపతులకు జన్మించాడు. అతను రచించిన "రస గంగాధర"మనే అలకార శాస్త్ర గ్రంధం అతన్ని విశ్వ విఖ్యాతుడిని చేసింది. రస గంగాధరం తో పాటు పంచలహరి, చిత్ర మీమాంసా ఖండనము, మనోరమా ఖండనము, జగదాభరణము, భామినీవిలాసాది అనేక గ్రంధాల్ని రచించి ధన్యు డయ్యాడు. మన తెలుగుగడ్డ జగన్నాథ పండితుడి వంటి దిగ్దంతులయిన మహా పురుషులకి ఆలవాలం. అదో మణిహారం.

**"జయంతి తే సుకృతినో రససిద్ధా కవీశ్వరాః"**

| TFAS Competation winners ( Music) | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| **Classical Music Sub Juniors** | | **Classical Music Seniors** | | **Semi Classical Music Seniors** | | **Movie Music Subjuniors** | |
| *Asha Yeluri* | *1st Prize* | *Pooja Seshadri* | *1st Prize* | *Keshav Gadiraju* | *1st Prize* | *Shruti Marichetty* | *1st Prize* |
| *Dhwani Venkataraghavan* | *2nd Prize* | *Samantha Devalaraju* | *2nd Prize* | *Sruthi Nanduri* | *2nd Prize* | *Srija Chitti* | *2nd Prize* |
| *Pranav S. Manikonda* | *3rd Prize* | *Sruti Nanduri* | *3rd Prize* | **Light Music Sub Juniors** | | **Movie Music Juniors** | |
| *Pranathi Miryala* | *Special Prize* | *Vivek Mallempalli* | *Special Prize* | *Lasya Kandakurthi* | *1st Prize* | *Lalasa Rachapudi* | *1st Prize* |
| **Classical Music Juniors** | | **Semi Classical Music Sub Juniors** | | *Shravanthi Manikonda* | *2nd Prize* | *Neha Annumolu* | *2nd Prize* |
| *Veena Nagaprasad* | *1st Prize* | *Asha Yeluri* | *1st Prize* | **Light Music Juniors** | | *Kavya Borra* | *3rd Prize* |
| *Neeharika Murthy* | *2nd Prize* | *Sruti Marichetty* | *2nd Prize* | *Saketh Kalla* | *1st Prize* | *Shanmatee Satish* | *Special Prize* |
| *Sabarinath Ramachandran* | *3rd Prize* | *Prahastha Tiraga* | *3rd Prize* | *Lasya J* | *2nd Prize* | **Movie Music Senior/Adult** | |
| *Aditya Guntuti* | *Special Prize* | **Semi Classical Music Juniors** | | **Light Music Seniors/Adults** | | *Brahmani Vanoma* | *1st Prize* |
| *Shreesruthi Raghavan* | *Special Prize* | *ShreeShruthi Raghavan* | *1st Prize* | *Brahmani Vanoma* | *1st Prize* | *Srilaya Bhavaraju* | *2nd Prize* |
| | | *Neeharika Murthy* | *2nd Prize* | *Rajyalakshmi Borra* | *2nd Prize* | *Lavanya Satish* | *Special Prize* |
| | | *Anika Nerella* | *3rd Prize* | *Lahari Vudayagiri* | *Special Prize* | | |
| | | *Aditya Gunturi* | *Special Prize* | | | | |

| TFAS Competation winners ( Dancing) | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| **Classical Dance Junior Solo** | | **Classcal Dance Seniors/Adults** | | **Classical Dance Group -2nd Prize** | | **Movie Dance Groups** | |
| *Lasya Mudigodi* | *1st Prize* | *Shailaja Medicherla* | *1st Prize* | *Priya Bhargava* | | *Sriya Vudata* | |
| *Saranya Turimella* | *1st Prize* | | | *Akhila Annadanam* | | *Chandana Singathi* | |
| *Deeksha Kommireddi* | *2nd Prize* | **Classical Dance Group Juniors** | | *Saranya Thurimella* | | *Manasvi Reddy* | |
| *Sruti Sudhakar* | *3rd Prize* | *Lalasa Rachapudi* | *1st Prize* | *Sruthi Yanamandra* | | *Divya Chintamaneni* | |
| | | *Ananya Putta* | | | | *Ananya Chunduru* | |
| **Classical Dance Senior Solo** | | *Varsha Etigunta* | | **Classical Dance Group -3rd Prize** | | *Raaga Singireddi* | |
| *Monica Neravetla* | *1st Prize* | *Kruthika Chintamani* | | *Pooja Gummadavalli* | | | |
| *Alekhya Gunturi* | *2nd Prize* | *Meghana Kolanu* | | *Manasvi Meddam Reddy* | | *Alekhya Madiraju* | |
| *Varsha Garla* | *3rd Prize* | *Lasya Mudigati* | | *Anuhya Vellore* | | *Shrutipriya Katpally* | |
| *Pramoda Baptla* | *3rd Plrize* | *Samhitha Padmanabhini* | | *Sriya Vudata* | | *Anisha* | |
| | | *Suhas Etigunta* | | *Alekhya Singathi* | | *Isha* | |
| | | *Varsha Etigunta* | | *Chandana Sai Singathi* | | *Kavya* | |
| | | *Pavan Gandi* | | **Classical Dance Group Seniors** | | *Sruti Sudhakar* | |
| | | | | *Alekhya* | | | |
| | | **Movie Dance Solos** | | *Pramoda* | | *Sanjana Mandapati* | |
| | | *Tushira Venkatayogi* | *1st Prize* | *Varsha Garla* | | *Saahya Nara* | |
| | | *Panchajanya Vangapandi* | *2nd Prize* | *Ananya* | | *Anvtha Sathya* | |
| | | *Ananya Putta* | *Special Prize* | | | *Lasya Vudayagiri* | |
| | | | | | | *Thanmaya Madipati* | |

| TFAS Competation Winners (Tennis) | | | | | |
|---|---|---|---|---|---|
| **2012 TFAS Tennis Tournament Results** | | | | | |
| **Junior Boys** | | **Seniors -Doubles** | | **Open- DOUBLES** | |
| *Junior Boys -WINNER* | *Ajay Gupta* | *Seniors -Doubles- WINNER* | *Raju Vegesna* | *Open- DOUBLES- WINNER* | *Narendra Bandaru* |
| *Junior Boys -FINALIST* | *Yash Gupta* | *Seniors -Doubles- WINNER* | *Narendra Bandaru* | *Open- DOUBLES- WINNER* | *Raghuram Vadapally* |
| *Junior Boys -SEMIFINALIST* | *Neelesh Vaddi* | *Senior- Doubles - FINALIST* | *Ramakrishna Seethal* | *Open- DOUBLES-FINALIST* | *Vijay Sarathi Nara* |
| **Senior Boys** | | *Senior- Doubles - FINALIST* | *Ravi Veeravalli* | *Open- DOUBLES-FINALIST* | *Raghavan Sreenivas* |
| *Senior- Boys WINNER* | *Nishant Gona* | *Senior- Doubles -THIRD PLACE* | *Ramesh Paruchuri* | *Open- DOUBLES-SEMIFINALI* | *Phani Kumar Saraswatula* |
| *Senior -Boys FINALIST* | *Rahul Kacham* | *Senior- Doubles -THIRD PLACE* | *Ashok Pilly* | *Open- DOUBLES-SEMIFINALI* | *Krishna Rama* |
| **Junior Girls** | | **Open- Singles** | | *Open- DOUBLES-SEMIFINALI* | *Suresh* |
| *Junior Girls -WINNER* | *Riya Ravi* | *Open- Singles-Winner* | *Madhav Ponamgi* | *Open- DOUBLES-SEMIFINALI* | *Murali* |
| *Junior Girls -FINALIST* | *Varsha Ayyalapu* | *Open- Singles-FINALIST* | *Phani Kumar Saraswatula* | | |
| | | *Open- Singles-SEMIFINALIST* | *Raghavan Sreenivas* | | |
| | | *Open- Singles- SEMIFINALIST* | *Karunakar Kode* | | |

***   ***   ***   ****

ఇంగ్లీషు  మేష్టారు క్లాసులో పిల్లల్ని పేర్లడుగుతున్నాడు. “కర్రా వారబ్బాయ్ ! నీ పెరేవిట్రా?”  “కర్రా బుల్లి బాబండి.” “ మీ నాన్న పేరు?” “ మా నాన్నగారి పేరు కర్రా సూర్య ప్రకాష్ అంటారండి.” “ అల్లాగా. ఇవే ఇంగ్లీషు లో చెప్పు చూదాం.” మై నేమీస్ స్టిక్ స్మాల్ బాబు అండ్ మై ఫాదర్స్ నేమీస్ స్టిక్ సన్ లైట్ “  ఇంగీషు మేష్టారుకి కళ్ళు బైర్లు కమ్మాయి.

# ANAND & RAO TEAM

**Ready to serve your real estate needs !!!**

## Middlesex, Mercer, Somerset, Burlington, Monmouth & Ocean Counties

***NEW CONSTRUCTION!! SINGLE FAMILY HOMES FROM MID 300'S!!***

***ALSO 55+ NEW TOWN HOMES FROM HIGH 200'S***

**Selling:** **Call us for free market analysis of your home and our listing incentive!!! Take advantage of the spring home selling market and We'll get your Home SOLD!!!** ***FOR TOP DOLLAR $***

**Buying:** **We will do everything in our power to find you your dream home. If you want to sell your existing home and buy another home, we will guide you all the way. We are Top Rental Agents as well.**

**Govind Anand**
**Nacharaju "Rao"**
**Sales Associates**
**ERA Properties Unlimited**
301 North Harrison Street, Suite 31
Princeton, NJ 08540
Tel # 609-921-2200 (Off)
609-915-9441 (Direct George)
govindanand@hotmail.com
732-208-4389 (Direct Rao)
raobombay@gmail.com




## *Don't Delay Call Govind or Rao Today*

*" Our goal is to establish life long relationship with clients and their families"*

**EXPERIENCE, KNOWLEDGE & RESULTS OF 30 YEARS**
100'S OF HOMES LISTED AND SOLD IN MIDDLESEX, MERCER, SOMERSET, MONMOUTH, OCEAN & BURLINGTON COUNTIES

# మెఱపులు : “తలనొప్పికి చికిత్స కిరీటం కాదు”

**డా. వేమూరి వేంకట రామనాధం**

ఇటీవల ఒక పుస్తకంలో ఈ సామెత చూచాను – ఆంగ్లంలో; “A crown is no cure for the headache.” ఇందులో ఇమిడియున్న అగాధసత్యం నా మనస్సులో చిందులు వేసి, యీ వ్యాసం వ్రాయ ప్రోత్సహించింది.

తొలుదొల్తగా ఈ వాక్యంలోని భౌతికసత్యం సూక్ష్మంగా సుల భంగా గమనించుదాం. తలనొప్పికి కిరీటానికి గల సంబంధం తలకు కిరీటానికి గల సంబంధం నుండి పేర్కొన బబడింది. కిరీటం ధరించిన తలకు ఎన్నోరీతుల అధికారం ఉంటుంది గదా, ఎన్నో కార్యాలను సాధించవచ్చునుగదా; అయితే తలనొప్పిని నివారిం చగల శక్తి మాత్రం కిరీటానికి లేదు. తలకు కిరీటానికి గలది దగ్గఱ తనం మాత్రమే. కొన్ని పరిస్థితులలో అది తలకు అందం చేకూర్చుతుంది - కనీసం, అని యైనా అనుకొనటం జనసామ్యా నికి చిరపరిచిత భావమే గదా. ఆ కిరీటం ఎన్నో వసతులను కల్పించగలదు, ఎన్నో భౌతికఫలాలకు మూలం కావచ్చును. కాని తలనొప్పిని తగ్గించగల శక్తిమంతమైనది మాత్రం కాదు కిరీటం. నిజానికి చాల పరిస్థితులలో దాని వలన తలకు నొప్పి తగ్గదుగదా, లేని నొప్పి తటస్థం కాగలదు కూడ. ఈ అలంకారగర్భితమైన వా క్యంలో గల భావం కొంత వివరంగా చర్చించడమే ఈ వ్యాసం ఉద్దేశ్యం.

సాధారణంగా ఏ దేశం లో నైనా, ఏ వేళ నైనా కొన్ని కొన్ని కష్ట సాధ్యమైన సమస్యలు ఉంటాయి. ఇవి “మేము” తీర్చగల ము, అన్న మ్రోత చేసి ప్రభుత్వం చేతిలోకి రప్పించుకొనచూడటం రాజకీయనాయకుల పరిచిత ప్రవర్తనయే గదా. దేశాన్ని ఎదు ర్కొంటూ, ప్రజకు కష్టము, అశాంతి, కలిగించే సమస్యలెన్నో ఉంటా యి గదా – రోజు రోజు ప్రపంచ పరిస్థితుల ప్రాబల్యం వలన ఇది మరింతగా కష్టసాధ్యములవుతున్నాయి. నిజానికి కొన్ని సమస్య లకు తటాలున గాని సూక్ష్మ కాలంలో గాని తృప్తి కరమైన విఱుగు డు లేకపోవచ్చును. కాని అవి ఎదుర్కొనవలసిన ఆవశ్యకత దేశప్రభుత్వానికి ఉన్నది. “ఇది మేము శక్తిమంతంగా నిర్వహిం చగలము“, అన్న మ్రోత చేస్తూ ప్రభుత్వపు త్రాళ్ళు చేతిలో చిక్కిం చుకొన ప్రయత్నించటం దాదాపు ప్రతి రాజకీయ నాయకునికి వెన్నతో చిక్కిన విద్యయే గదా. పలికిన దంభానికి సమానాం తరమైన ఫలితం తన వలన దేశానికి, ప్రజకు, సంభవిస్తుందా అన్నది వేఱుప్రశ్న. ఈ భావం మరొక విధంగా ధ్వనించేదే యీ వ్యాసశీర్షికలోని వాక్యం.

ఈ వ్యాసానికి ఉచితమైన కొన్ని కొన్ని విషయాల పైన దృష్టి బఱపే ముందు, ఒక ముఖ్య అంశం సూక్ష్మంగా నైనా మనసులో ఉంచుకోవాలి. ఎన్నో సందర్భాలలో, ఎన్నో దేశాలలో ఈ వ్యాస శీర్షిక అక్షరాల నిజం కావటమే కాక, తలనొప్పిని కిరీటం హెచ్చి స్తుంది అని కూడ మనం గమనించవచ్చును. అనగా తీరని బరువు, శీఘ్రం గా తగ్గించ నలవి కాని క్లిష్టత స్పష్టంగా ఉన్న సందర్భంలో ఈ సంభవానికి మరింత ప్రాచుర్యం ఉంటుంది.

కిరీటానికి గల శక్తి దేశసౌభాగ్యం కొఱకు, ప్రజా సౌఖ్యం కొఱకు వలసిన, ఉచితమైన కార్యక్రమాలు నడపగల్గటంలో ఉంది. ఇవి విజయవంతంగా, తలచిన సత్ఫలితాలకు ఆలంబంగా నిర్వహించ గల పటిమ కిరీటం ధరించే వ్యక్తికి గల రాజకీయ బలమే కాకుండా, దానితో పాటు ప్రజాబాహుళ్యం మెచ్చుకొనే నైతిక ఘనత ఉండాలి. ఇది కొఱవడినప్పుడు తన కార్యక్రమాలు భౌతికంగా ఏ మాత్రం విజయం సాధించినా, వాటికి సమానాం తరంగా ప్రస్ఫుటం కావల సిన ప్రవర్తన నైర్మల్యం రాజకీయ నాయకునిలో లోపించినప్పుడు, అది తఱుగుదలలో ఉన్నదని జనసామాన్యం పెదవి విఱచి నప్పుడు, కిరీటం దాల్చిన వ్యక్తి దాని వలని ఫలితాలను తాను పొందదలచినట్లు ఉన్నా తన కార్యక్రమం దేశానికి ప్రయోజ నకరంగా ఉన్నదన్న విశ్వాసం నలుపట్ల నీరసిస్తుంది. ఈ పరిస్థితి – దిద్దబడకుండా – ఉన్న కొలది దేశం యొక్క తలనొప్పికి అతని కిరీటం మందుగా పరిణమించదు. ప్రజా బాహుళ్యానికి, కిరీట భోగికి మధ్య అంతరం పెరుగుతుంది. దేశంలో అశాంతికి మొలక లేర్పడుతాయి. దేశంలోని రాజకీయ పక్షాల పరిస్థితులను బట్టి, ఒకొక్కప్పుడు ప్రభుత్వం చేతిలో గల నాయకుని దింపి వేయా లన్న ఆత్రత జనసామాన్యంలో కలుగుతుంది. రాజకీయపక్షాల పరిస్థితులను బట్టి అతని పదవికి తోడనే నష్టం వాటిల్లక పోయినా అతని నాయకత్వం వలని ప్రయోజనం ప్రజకు, దేశానికి తగ్గు

పైనంలో ఉంటుంది. క్రమంగా తన పదివికే నష్టం కలిగే ప్రమాదం ఉంటుంది. జాగ్రత్తగా ఆలోచిస్తే, ఇక్కడ తన కిరీటం దేశానికి తల నొప్పి కలిగించుటే కాక, తనకు క్రమంగా స్థానభ్రష్టత్వం కలిగించ గల వేరు గలదిగా పరిణమిస్తుంది.

భారతదేశం వంటి ప్రదేశాల రాజకీయపరిస్థితులను పరిశీలిస్తే, కిరీటం ధరించే వాని(రి)కి నిక్కువముగా తలనొప్పి కలుగ వలసినా, కలిగినా, పరిపాలనరథం నడిపే తంత్ర విజ్ఞానికి, పక్షానికి (లేక పక్షాలకు) అలాంటి బాధలు తమ సాధారణ రాజకీయ యాత్రలో అతి సామాన్యంగా ఉంటాయి; ఈ కారణంగా కిరీటం యొక్క బరువు వలన వారికి తలనొప్పి ప్రత్యేకంగా దినదినం రాకపోవచ్చును; కాని ఏదో నాడు అది భరింప నలవికాని విధంగా సంక్రమిస్తుంది. తమ పదవులు పోవచ్చును, కాని ఒక చిన్న షరా దేశపరిస్థితులను బట్టి ఆ స్థానంలోకి ఎక్కే నాయకుని పరిస్థితి కాలక్రమాన భిన్నంగా ఉంటుందో లేదో ఎవరికెఱుక?

కిరీటమన్న పదం నాకు మరొక అంశం గుర్తుకు తెస్తుంది. సాధారణంగా ఏ దేశపు ప్రభుత్వాని నైనా కిరీటంగల సంస్థగా వ్యవహరించి యీ చర్చ ఇంతవఱకు సాగించాము. కాని కొన్ని దేశాలలో కాలక్రమాన వీటి సంఖ్య కుదించుకు పోతున్నది. నిజంగా కిరీటం భౌతికంగా ధరించే వ్యక్తికి స్థానం గల రాజకీయ వ్యవస్థ కొలది దేశాలలో ఇంకా ఉన్నది గదా. ఉదా: ఇంగ్లండు. ఆ కోణంలో ఈ వ్యాసశీర్షిక విచారిస్తే, భౌతికంగా కిరీటంవలని తలనొప్పి, అది ధరించే వ్యక్తికి (రాజు లేక రాణికి) కలుగదు. ఆ నొప్పి రాజకీయరథం నడిపించే ప్రధానసారథికి – వాని అనుయా యులకు కలగవచ్చును. దానికి కారణం గా ఆ స్థానాలలో ఉన్న వ్యక్తులకు కష్టాలు కల్గవచ్చును, పదవులు పోవచ్చును; కాని కిరీటం ధరించిన వ్యక్తికి మాత్రం మరొక మంత్రివర్గం అధిష్టానాకి తన వేలిముద్ర వేస్తాడు. ఇక్కడ భౌతికంగా "కిరీట" మన్న పదానికి అదరు లేదు, అది ధరించిన వానికి తలనొప్పి కలుగదు.

ఈ వ్యాసం ముగింపులో కొన్ని ముఖ్యాంశాలను గమనించు దాం. **ఒకటి**: కిరీటం అవసరం. (ఇక్కడ ఈ పదం అలంకార రీత్యా ఉపయోగించబడింది) అనగా పరిపాలనకు కేంద్రం, మూలసారధి, కావాలి గదా. **రెండు**, ఆ కిరీటం ప్రసాదించే అధికారం, అవకాశం, ప్రజాహితం కోసం ఉపయోగించాలి. **మూడు**, ఇది సదుద్దేశ్య మేకాని వాస్తవికంగా అదిగల వ్యక్తికి తన కార్యక్రమం మీదకన్న తన పదవి మీద వ్యామోహం ఇనుమడిస్తుంది. **నాలుగు**, దాని వలన కొన్ని కొన్ని చేయరాని పనులు, ప్రజాప్రయోజనం కన్న తనకు (స్వయంగా, లేక రాజకీయం గా) ప్రయోజనం కలుగ జేసే కార్యక్రమాల మీద వాంఛ పెరుగుతుంది. **అయిదు**, దాని వలన "తలనొప్పి" ప్రారంభమవుతుంది. అది తక్షణం కావచ్చును, క్రమక్రమంగా కావచ్చును.

ఈ వ్యాసశీర్షికను బోలిన వేరొక బహుపరిచితమైన సామెత ను గమనించుదాం: కిరీటం ధరించే శిరస్సు అసౌకర్యవంతంగా ఉంటుంది అని. ("uneasy lies the head that wears the crown.") ఇది కిరీటానికి శిరస్సుకు గల క్లిష్టసంబంధం విశదం చేస్తుంది. ఈ వ్యాసం – ఇందలి స్థూలసందేశం – రీత్యా, పరిపాలన అనే అశ్వం యొక్క కళ్ళెములు చేతిలో గలవాడు ఆ గుఱ్ఱం గంతు విషయంలో ఎంత ఉద్ధృతమైన జాగ్రత్త కలిగియుండాలో విశదం చేస్తుంది. నిజజీవితంలో ఈ గుఱ్ఱం "పోనీలే" అని వదిలిపేయ గలది కాదు. ఎవరో ఒకరు అది నడపక తప్పదు. కొన్ని విధాల అది అసౌకర్యవంతమైన ఉద్యోగం అయినా, అనిపించినా, అది కష్ట సాధ్యమైనా, అనిపించినా ప్రజాక్షేమకరంగా ప్రభుత్వాన్ని తగురీతిని నడిపించవలసియుంది.

మనమెరిగిన (ప్రపంచ) రాజకీయ పరిస్థితులలో కిరీటం తల నొప్పిని కలిగించగలదని మనం నిర్ధారించవచ్చును. ఇది తెలిసియే ఆ తలనొప్పికోసం నాయకులు తాపత్రయ పడతారు.

ఎవరికి వారు ఈ తలనొప్పి తనకు రాదు, అనుకుంటారు.

*** *** *** ***

ప్రముఖ నటుడు ఏ.వి.ఎస్. నటుడు కాక పూర్వం మద్రాస్ వెళ్లి సినిమాల్లో వేషాలిమ్మని అడగడానికి బాపు గారిని కలిసారుట. పనిలో వున్న బాపుగారు చికాకు పడుతూ బయటికి వచ్చి కుశల ప్రశ్నలయిన తరవాత వచ్చిన పని తెలుసుకుని " మీ మొహం అద్దంలో ఎప్పు డయినా చూసుకున్నారా? ఓ మాటు చూసుకోరాదూ"అని చమత్కరించి వెళ్లిపోయరుట. ఈ విషయం ఓ ఇంటర్వ్యూలో ఏ.వి.ఎస్., తాను బాపు-రమణల గారి దర్శకత్వంలో ("పెళ్లి పుస్తకం") సినీ ఆరంగేట్రం చెయ్యడం తన అదృష్టమని చెప్పుకొచ్చారు. (యు ట్యూబ్ నుంచి)

**Roopa Nampally**

**Weichert Sales Associate**

Weichert, Realtors



Your Local Neighborhood Specialist
Weichert Realtors
431 Route 18 East Brunswick, NJ 08816
732-547-7800 (Office)
732-397-9185 (Cell)
Website: www.roopanampally.net
E-Mail: nroopa@comcast.net
Fluent in Telugu and Hindi

# *Internal Medicine Group*

**Board Certified**

Dr. Arvind Doshi M.D.
Dr. Priti Mehta M.D.
Dr. Sujatha Muppala M.D.

Health is the only everlasting wealth. An ounce of Prevention is worth a pound of cure

- High Blood Pressure, Diabetes and High cholesterol are "Silent Killers" and tight control will prevent heart attacks and stroke
- Hospital affiliations with St. Peter Hospital, JFK Medical Center and Princeton Hospital
- Learn the Secrets of Nutrition to achieve desired Weight Loss
- Learn about all the Cardiovascular risk factors responsible for clogging the arteries

**<u>Office Hours:</u>**
Monday – Friday : 9.00 AM to 5.00 PM
Saturday : 9.00 AM to 2.00 PM

5 Stanworth Road
Kendall Park, NJ 08824
Phone: (732) 297-2343

906 Oak Tree Road, Suite K
South Plainfield, NJ 07080
Phone: (908) 822-2277

# మన … వరాలు

- శ్యామలాదేవి దశిక, North Brunswick, NJ

మా అమ్మాయి పెళ్ళి అయినప్పటి నుంచీ దంపతులిద్దరూ నెలకోసారి "ఇదిగో వస్తున్నాం" అంటూ ట్రాఫిక్ సెపంతో ఆలస్యంగా వచ్చి, ఇలా మొహాలు చూపించి అలా వెళ్ళిపోతూ వుంటారు. నేను ఎప్పుడైనా "ఏమిటో వచ్చారన్న మాటేకాని వాళ్లతో మాట్లాడినట్లే లేదు" అని అనగానే మావారు వెంటనే "అసలంటూ వస్తున్నారు దానికి సంతోషించు!" అంటూ జీవిత సత్యాన్ని గుర్తుచేస్తూ వుంటారు. సరేలే అని వాళ్ళ విషయంలో అడ్జస్ట్ అయిపోయాను కానీ అమ్మమ్మని అయ్యాక అడ్జస్ట్ అవటం కష్టంగా వుంది. దానికి తోడు ఎక్కడి కెళ్ళినా అందరూ "మీ మనవరాలు ఎలా వుంది … ఏం చేస్తోంది … ఎవరి పోలికా" అవటా అంటూ బోలెడు ప్రశ్నలు. అందుకే ఎలాగైనా దాన్ని ఓ నాలుగు రోజులు మా దగ్గిర వుంచుకునే అవకాశం కోసం ఎదురు చూడ్డం మొదలు పెట్టా.


మా అమ్మాయి కిండర్ గార్టెన్ లో వున్నప్పుడు ప్రతి వారం దానికి చాలా ఇష్టమైన "షో అండ్ టెల్" కోసం ఇంట్లో కనిపించిన వస్తువులు అన్నీ పట్టుకెళ్తూవుండేది. ఓ సారి డ్రెస్సర్ మీద వున్న నా గోల్డ్ నెక్లెస్ ని గుట్టుచప్పుడు కాకుండా బ్యాగులో వేసుకుని వెళ్ళింది. అది చేసినట్టే నేను కూడా ఈ బంగారాన్ని తెచ్చేసుకుని వాళ్ళ అమ్మకు చెప్పకుండా "షో అండ్ టెల్" కి తీసుకు వెళ్ళాలని నా వుబలాటం.

ఓ మంచి రోజు చూసుకుని ఆశగా అడిగా "పాపని నాలుగు రోజులు నాదగ్గర వదిలేయవే" అని. మా అమ్మాయి వెంటనే ఏం మాట్లాడుతున్నావు అన్నట్టు చూసి "షి ఈజ్ జస్ట్ ఎ బేబీ మామ్… షి నీడ్స్ మి" అంటూ కళ్ళెర్ర చేసింది. కొద్ది నెలల తర్వాత మళ్ళీ అడిగితే అప్పుడు "దాన్ని చూసుకోవడం నీకు కష్టమవుతుంది బిసైడ్స్ యూ డోంట్ నో హౌ టు టేక్ కేర్ ఆఫ్ ఎ బేబీ" అంటూ కేసు కొట్టిపారేసింది. చూస్తుండగానే దానికి పది నెలలు రావడం దాన్ని డే కేర్ లో జాయిన్ చెయ్యడం కూడా అయిపోయింది. ఇదే మంచి సమయం అనుకుని ఈ సారి ధైర్యంగా అడిగా. మా అమ్మాయి వెంటనే తెలివిగా "పగలు బానే వుంటుంది … కానీ రాత్రిపూట నేను కనిపించకపోతే ఏడుస్తుంది" అంటూ, "అయినా నీకు ఎన్నిసార్లు చెప్పాలి" అన్నట్టు ఓ లుక్ ఇచ్చింది! ట్రై అండ్ ట్రై … అని ఇలా అడగ్గా అడగ్గా చివరికి ఓ రోజున "ఓకే మామ్ యూ కెన్ హేవ్ హర్" అంటూ పచ్చజెండా వూపింది.

పసిపిల్ల వస్తోందని మావారు వాక్యుం క్లీనర్ తో, నేను డస్ట్ క్లాత్ తో, ఇల్లు పైనుంచి కిందదాకా క్లీన్ చేసాం. మా అమ్మాయి - అల్లుడు ఆజ్ఞానుసారం దానికి ఏమేం కావాలో అన్నీ కొని సిద్ధం చేసాం.

మా మనవరాలు మా దగ్గిర వున్న వారం రోజులు మా ఇల్లు దాని నవ్వులతో … కేరింతలతో … అల్లరితో … దాని భాషలో అది పాడిన పాటలతో … సందడి సందడిగా గడిచిపోయింది. మధ్యమధ్యలో మా వారికీ మా మనవరాలికి పోట్లాటలు … యుద్ధాలు కూడా జరిగాయి. అది రోజు బేబీ సిట్టింగ్ కి వెళ్ళే "లిండా ఇంట్లో" బోలెడు విలువైన వస్తువులు అందుబాటులో వున్నా "నీనా" ముట్టుకోదని మా అమ్మాయి చెప్పినప్పటి నుంచీ, ఇక్కడ కూడా దాన్ని డిసిప్లిన్ లో పెట్టాలని మావారు కంకణం కట్టుకున్నారు. "ఆఫ్టాల్ లిండా చెయ్యగా లేంది నేను చెయ్యలేనా" అంటూ నేను వస్తువులు జాగ్రత్త చేయబోతుంటే అడ్డుపడ్డారు. దానికి మా ఇంటికి రాగానే తెలిసిపోయింది ఇక్కడ తనదే రాజ్యం అని తనే మహారాణి అని. ఈయన ప్రతిసారి కళ్ళు పెద్దవి చేసి … ముక్కు మీద వేలు పెట్టి … బుర్ర అటుఇటూ వూపుతూ నో … నోహ్ … నోహ్ … నో అంటూ క్లాసు తీసుకోవటం, అది వెంటనే నాతో పెట్టుకోకు అన్నట్టు గబ్బర్ సింగ్ లో లాగా "కెవ్వు" మని కేకపెట్టి, దాని పని అది చేసేసేది.

ఈ ఒక్క విషయంలో మాత్రం వాళ్ళ తాతగారిని బద్ధ శత్రువుని చూసినట్టు చూసేది. కానీ దానికి వాళ్ళ తాత గారంటే బోలెడంత ఇష్టం! తనకోసం సెలవపెట్టి మరీ ఇంట్లో వున్నారని హాస్పిటల్ నుంచి వచ్చే ఫోన్ కాల్స్ అన్నీ అదే హేండిల్ చేసింది. తనకు చెప్పకుండా ఎక్కడ ఆఫీసుకు తుర్రుమంటారో అని తెలివిగా తాతగారి బ్యాడ్జ్ … బీపరు వగైరా ఎక్కడో దాచేసింది. ఆ దాచేయడంలో పనిలో పని ఎందుకైనా మంచిదన్నట్టు నా సెల్ ఫోన్ ఆఫ్ చేసి మరీ దాచేసింది. దాని కోసం నేను వెతకని చోటు లేదు. వున్న వారం రోజులు అది బాస్ గా చెలామణి



**Raja Kanukollu**
**Broker Associate**

## Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?

## Put experience to your advantage….. Call Raja!

***Fluent in Hindi, Telugu and Tamil!!***

Call Raja for a ***FREE*** Market Analysis….just 20 minutes of your time!

Century 21
Real Estate for Your World

***Meet Rajagopal Kanukollu……….***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

**John Anthony Agency**
**1815 Oak Tree Road**
**Edison, NJ 08820**

**Office: (732) 906-2300, x13**
**Cell: (732) 762-1076**
**rajaedison@hotmail.com**

# ESTHETIC
## DENTAL CARE
COMPLETE ORAL HEALTH SOLUTIONS

# Rajeev K. Upadya, DMD

**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Designing the smile of your life… TO LAST A LIFETIME***

అవుతుంటే మేము పిల్లలం అయిపోయాం. మా అమ్మాయి ఓ రోజు పొద్దున్నే లేపి "ఎన్నింటికి వస్తారు? తొందరగా బయలుదేరండి ... వుయి కాంట్ వైట్ టు సీ హర్ ..." అన్నప్పుడు గాని ఇహం తెలిసిరాలేదు.

మా "నీనా మాధురి" వెళ్ళి పోగానే మా ఇల్లు మళ్ళీ నిశ్శబ్దంగా అయిపొయింది. దేవాలయానికి, దసరా బొమ్మల కొలువు పేరంటాలకు, అది వేసుకున్న బుజ్జి పరికిణీలు వెనక్కి పెడుతుంటే ... మాల్ లో మారాం చేసి కొనిపించుకుని ఇక్కడే వదిలేసిన దాని టాయి టెలిఫోన్ ని జాగ్రత్త చేస్తుంటే ... కాబినెట్ లు తెరవగానే చిందరవందరగా వున్న గిన్నెలు ... వాటిల్లో దాని ఆట వస్తువులు చూసి, నా మనస్సు నా ప్రమేయం లేకుండా ముప్పై ఏళ్ళు వెనక్కి వెళ్ళి పోయింది. మనల్ని చుట్టుకుని ... మనల్నే అంటిపెట్టుకుని ... మన చెయ్యి గట్టిగా పట్టుకుని ... మన బుజాల మీద అమాయకంగా పడుకున్న ఆ పసి(డి) మోహాల కోసం ... ఆ మధుర స్మృతుల కోసం మనస్సు ... అప్పుడప్పుడు ... ఎక్కడో దాచిన జ్ఞాపకాల దొంతరను కదిలిస్తూ వుంటుంది.

ఈ గడ్డమీద పుట్టి ... ఏ అనుభవం లేని మన పెంపకంతో ... రెండు విభిన్న సంస్కృతుల మధ్య చిక్కుకుని ... ఎన్నో సవాళ్ళను ఎదుర్కుంటూ ... పెరిగి పెద్దైన మన పిల్లలకు కలిగిన పిల్లల్ని ఎప్పుడు చూసినా, నా కనిపిస్తుంది వీళ్ళు నిజంగా మన ... వరాలే అని! చుట్టాలు వచ్చి వెళ్ళిన తర్వాత బడికి వెళ్ళే పిల్లవాడిలాగా, పాపం మర్నాడు ఆఫీసుకు బయలుదేరిన మావారిని చూస్తే జాలేసింది!

దిగాలు మొహంతో షూస్ వేసుకుంటున్న మావారు వున్నట్టుండి ఒక్కసారి గట్టిగా నవ్వటంతో ఏమిటా అని దగ్గరకెళ్తే "ఇదిగోనోయి నీ సెల్ ఫోన్" అంటూ షూ లోంచి తీసి నా చేతిలో పెట్టారు.

*** *** ***

## తండ్రి ప్రేమ


భమిడిపాటి కామేశ్వరి

తండ్రి ప్రే మ అపూర్వ కదళీఫలం
కడు కమనీయం
కాలుష్యరహిత కాంచన సుమం
కాఠిన్యం కాదు అది క్రమ శి క్ష ణా క్రమం
కానరాని వాత్సల్యపు కలకండ!
అవ్యాజం, అపూర్వం ||కన్న తండ్రి ||
అనుంగు బిడ్డలకై ఆశల ఊహల నల్లి
కలలపల్లకి నెక్కి కడుపు పంటని గని
కోటి కోటి ఊహల అందలాలెక్కి మురియు
కండలు కరిగించి కష్టించి సాకు ||కన్నతండ్రి ప్రేమ||
పసితనము నుండి పడి లేచే బుడి బుడి అడుగుల కు
వడి వడి నడకలు నేర్పి, దుడుకు తనాలు మాన్పి
సమత మమతల దెలిపి సుద్ధి బుద్ధులు గరపి ప్రతి క్షణం
పర్యవేక్షణతో,
యవ్వనదశను అడుగులు తడబడనీక అండ గా నుండి,
నడకలు, నడతలు నేర్పి నైతికవిలువల పునాదితో
భవిత బంగారు బాటగా
సుగమము చేయు ||కన్నతండ్రి ప్రేమ||
ఆపదల వేళ ధీర గంభీర సరళిని హృదయాంతరాళ ముల
ఆందోళ నావేదనల నిక్షిప్తపరచి బేలగాక
ఆవేదన, ఆవేశముల దాచి వలసిన ఉపచారముల నందించు
తండ్రిప్రేమ కడు మధురం, తియ్యని వగరున్న పవిత్ర ఫలం

Strike while the... Bug is close
Never underestimate the power of........Termites
You can lead a horse to water but........how?
The pen is mightier than the........Pigs
Where there's smoke there's.......Pollution
Two's company, three's.............The Musketeers

Dinesh: Dad, what are four grapes and three grapes?
Dad: Don't you know a simple sum like that - haven't you done a problem like that before?
Dinesh: No, Dad, we always use bananas at school.

Rohit : Dad, may I please have an ice-cream?
Father: Rohit, you should not eat ice-cream in winter.
Rohit : I can heat it before eating it.


Make
every
moment
precious.
SONA
JEWELERS
GIA
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www. sonajewelers.com

## భక్తి – మోక్షసాధనం

**భారతం శ్రీమన్నారాయణ, తాడేపల్లిగూడెం**

మానవుని ఆత్మ ఇంద్రియాల అధీనంలో ఉంటుంది. ఇంద్రియాలు ఆత్మను బహిర్ముఖంగా ప్రయాణం చేయించి, ఆత్మకు తన నిజస్వరూపం తెలియకుండా అడ్డుపడుతూ ఉంటాయి. బయటిప్రపంచంలో ఎన్నో సుఖాలు, ఆనందాలు ఉన్నట్లుగా భ్రాంతిలో ముంచుతూ ఉంటాయి. బుద్ధికి బయటి సుఖాలు నిరర్థకాలు, అశాశ్వతాలు అని కొంచెం తోస్తూ ఉన్నా, ఔక్కలపురుగులు మంటలోనే పడి నశించినట్లుగా మనసు మాత్రం ఇంద్రియభోగాలలోకే ఆకర్షింపబడుతూ ఉంటుంది. వయసు పండిన దశలో మనవుడీ ప్రాపంచిక విషయాల పట్ల విసుగు చెంది, వీటి నుండి విముక్తిని పొందవలసిన అవసరాన్ని గుర్తిస్తాడు. అందుకోసం సద్గురువులను ఆశ్రయిస్తాడు.

మన ప్రాచీన ఋషులు, గురువులు మన బుద్ధి యొక్క పరిమితులను బట్టి కొన్ని మోక్షసాధనాలను చూపారు. వాటిల్లో భక్తిమార్గం ఒకటి. విశేషించి కలియుగంలోని మానవులచేత సులభంగా అవలంబించబడేదీ, ఆచరణకు వీలుగా ఉండేదీ, సత్ఫలితాన్ని కూర్చేదీ ఈ భక్తిమార్గమే అని మహాత్ములంతా అంగీకరించారు. భాగవతంలో ప్రహ్లాదునిద్వారా భక్తి తొమ్మిది విధాలు అని విశ్లేషించి చెప్పాడు వ్యాసమహర్షి. అవి – శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మనివేదనం అనేవి. పైవాటిలో శ్రవణానికి పరీక్షిన్మహారాజు, కీర్తనానికి శుకుడు, స్మరణానికి ప్రహ్లాదుడు, పాదసేవనకు లక్ష్మీదేవి, అర్చనానికి పృథుచక్రవర్తి, వందనానికి అక్రూరుడు, దాస్యానికి హనుమంతుడు, సఖ్యానికి అర్జునుడు, ఆత్మనివేదనానికి గోపికలు ఉదాహరణలుగా చెప్పబడ్డారు.

ఆదికావ్యమైన రామాయణంలోకూడా అవతారపురుషుడైన శ్రీరామచంద్రుని యెడల పై నవవిధ భక్తులను ప్రదర్శించిన వ్యక్తులు మనకు తారసపడుతున్నారు. వారెవరెవరో చూద్దాం –

**<u>శ్రవణం</u>** . దీనికి హనుమంతుడే ఆదర్శమూర్తి. దీని వివరం ఉత్తరకాండలో దొరుకుతుంది. రాముడే స్వయంగా హనుమంతుడితో 'నా కథ ఎంతకాలమైతే భూలోకంలోప్రచారంలో ఉంటుందో నువ్వు దాన్ని అంతకాలం వింటూ రమిస్తూ ఉంటావు' అంటాడు. ప్రసిద్ధమైన శ్లోకం 'యత్ర యత్ర రఘునాథ కీర్తనం, తత్ర తత్ర కృత మస్తకాఞ్జలిం' అనే శ్లోకంలో రామనామం (కథ) ఎక్కడెక్కడ వినబడుతుందో అక్కడికి వెళ్లి హనుమంతుడు తలను నమ్రతతో వంచి, ఆనందంతో కన్నీటిని కారుస్తూ, పరవశించిపోతూ వింటాడని చెప్పబడిన సంగతి మనకు తెలిసిందే. **<u>కీర్తనం</u>** – దీనికి స్వయంగా వాల్మీకియే ఉదాహరణ. వసంతకోకిలలా ఆయన రామకథను వర్ణించి చెప్పాడు. నారదుడిచ్చిన సూత్రప్రాయ కథను విస్తరించి రామాయణాన్ని పాఠ్యయోగ్యంగానే కాకుండా గానయోగ్యమైన కృతిగా కూడా అందించటం కీర్తనమే కదా. ఆయనచే శిక్షణ పొందిన కుశలవులు ఆయన తర్వాత రామాయణకథను గానం చేశారు. **<u>స్మరణం</u>** – సీత దీనికి ప్రబలోదాహరణం. రావణునిచే అపహృతయై లంకలో అశోకవనంలో ఉన్న ఆమె జీవించి ఉంది అంటే, ఆమె మనస్సులో రాముని ప్రేమను అనుక్షణం స్మరించుకుంటూ ఉండడమే కారణం. **<u>పాదసేవనం</u>** – దీనికి ఉదాహరణ భరతుడు. రాముడు అయోధ్యలోనే ఉంటూ దాన్ని పాలిస్తున్నాడనే భావంతో ఆయన పాదుకలనే (ఆయన ఉన్నప్పుడు ఆయన పాదాలను సేవించుకొనే విధంగా) నిత్యం సేవించుకుంటూ, ఆయన వచ్చేవరకు ప్రజాపాలనం చేసి ధన్యుడైన భక్తుడాయన. **<u>అర్చనం</u>** – శబరి రామార్చనంద్వారా మోక్షం పొందిన ఉత్తమోత్తమ భక్తురాలు. అనుక్షణం రామాగమనం కోసం ఎదురు చూసి, ఆయన రాగానే ఆకలి తీర్చడానికి కమ్మని ఫలాలనిచ్చి, అర్చించుకున్న శబరి ధన్యురాలు. గుహుడు కూడా ఈ కోవలోనివాడే. **<u>వందనం</u>** – విభీషణుడు దీనికి ఉదాహరణ. ఆత్మీయ సహోదరుని దుశ్చర్యను ఖండించి, సీతను రామునకు సమర్పించి శరణు కోరమని హితం చెప్పడం, అన్నగారి ఆగ్రహానికి గురియై శ్రీరాముని శరణు కోరి సర్వస్వ సమర్పణ చేసుకోవడానికి సిద్ధపడడం అనేవి ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగించే ఘట్టాలు. **<u>దాస్యం</u>** – లక్ష్మణస్వామి ఇందుకు ఉదాహరణ. యౌవనవతియైన భార్యను వీడి అన్నావదినల యోగక్షేమాలను స్వయంగా కాపాడుకుంటూ సదా అన్నగారి ఆజ్ఞలు పాలిస్తూ ధన్యుడైన త్యాగమూర్తి అతడు.




# *Would you like to straighten your smile?*

## 5 Reasons why braces at our orthodontic practice is right for you

- ***Ask Friends and Neighbors who they use or who they've heard is the best.***
  We've earned our reputation in the community with over 25 years of more than satisfied parents and patients. We're confident that when you ask... our name will be the one they mention.
- ***The Atmosphere is one that your child likes and you like.***
  Ours is a friendly, family atmosphere (Check us out...Anytime)
- ***The Doctor always communicates with the patient and parent.***
  You always receive clear, consistent and understandable communication ... Every Visit!
- ***Your needs are considered when scheduling and rescheduling appointments.***
  We're open 5 days a week, and we have early AM (7am) and evening hours (until 9:00 p.m.) available weekly to accommodate your child's after school activities and/or your hectic schedule.
- ***You receive assistance with insurance and payment plans.***
  We offer in-house interest free budget plans and we can charge your credit card, debit card or flex card monthly for your convenience. We also participate with Care Credit.

We Are In-Network providers with: GUARDIAN UNITED CONCORDIA Horizon MetLife Aetna CIGNA
and many more

Sterritt, D'Avanzo, Vives
RARITAN VALLEY Orthodontics

Somerville/Bridgewater
Branchburg
901 U.S. Hwy 202
Raritan, NJ 08869
908-231-1860
**www.fivestarorthodontics.com**

# $500 off Orthodontic Treatment

Must present this ad at consultation. Not valid with any other offer or prior services.
offer expires July 31, 2011

ఆయన దృష్టిలో రాముడే తండ్రి. సీతాసాధ్వియే తల్లి. ఈ విషయాన్ని సీతే స్వయంగా ప్రశంసిస్తూ చెప్పింది సుందరకాండలో. 'నాహం జానామి కేయూరే, నాహం జానామి కుండలే' శ్లోకాన్ని పండితులు వివరిస్తూంటే లక్ష్మణునికి సీత పట్ల గల మాతృభావన మన హృదయాలను కుదిపి తీరుతుంది. **సఖ్యం** – సుగ్రీవుడు దీనికి ఉదాహరణగా నిలుస్తాడు. రాముడే స్వయంగా 'నీవంటి స్నేహితులు పృథ్విలోనే ఉండర'ని సుగ్రీవునకు కితాబిస్తాడు యుద్ధకాండలో. **ఆత్మనివేదనం** – అంటే ఆత్మసమర్పణం. ప్రాణాన్ని సమర్పించడానికి కూడా సిద్ధమవడం. ఈ పని ఎవరు చేశారు? ఇంకెవరు? మన జటాయువు. సీతను రావణుడు ఎత్తుకునిపోతూ ఉన్న సమయంలో రావణుని శక్తిసామర్థ్యాలను లెక్కచేయకుండా వానిని ఎదుర్కొని, యుద్ధం చేసి, రావణుని వల్ల ఱెక్కలు తెగినవాడై, ఎట్లాగైనా ఆ వార్తను రామునకు తెలియజేయడానికై ప్రాణాలను నిలుపుకొని, రామునికి ఆ వార్తను తెల్పి, చివరికి ఆయన చేతుల్లోనే ప్రాణాలను విడిచిన ప్రథమశ్రేణి భక్తుడు జటాయువు. 'నా తండ్రి వలెనే ఇతడూ నాకు పూజనీయుడు' అని చెప్పి, రాముడే స్వయంగా అతనికి దశరథునికికూడా తాను స్వయంగా చేయలేకపోయిన అంత్యేష్టిని నిర్వర్తించి, ఋణంతీర్చుకొన్నాడంటే జటాయువు భక్తిలోని గాఢత్వం అర్థం అవుతోంది. 'యజ్ఞయాగాదుల చేసిన వారికీ, భూదానాది వ్రతాలు చేసినవారికీ లభించే అత్యుత్తమ లోకాలకు నీవు పోదువుగాక' అని రాముడు శోకంతో ఆయనకు నివాళులు అర్పించడం గమనించదగ్గది.

ఇలా రామాయణకావ్యంలో కూడా నవవిధభక్తులు నిరూపించబడ్డాయి. వీటిలో ఏమార్గాన్ని అవలంబించినా భగవత్ కృపాలబ్ధిని పొంది మానవులు సంసారబంధాల నుంచి విముక్తులవ్వడం నిజం. అయితే భక్తి మోక్షానికి సాక్షాత్తుగా సాధనం కాదు. పరంపరా సాధనమని వేదాంతమతం చెపుతున్నది. ఆ మతం ప్రకారం జ్ఞానమే మోక్షానికి సాక్షాత్సాధనం. "జ్ఞానాదేవహి కైవల్యం." సత్పురుషుల సాంగత్యం చేసి, సద్గురువులను ఉపాసించి, వారి బోధలద్వారా వివేకవైరాగ్యాలను పొంది, శ్రవణ, మనన, నిదిధ్యాసల మార్గంలో ప్రయాణించిన వారికి ముక్తి తథ్యం అని వీరి సిద్ధాంతం. పరాభక్తి అన్నా, జ్ఞానం అన్నా ఒక్కటే అని శ్రీ రామకృష్ణ పరమహంస ప్రభృతులు బోధించారు. కలియుగంలో భక్తిమార్గం చాలునని మహాత్ములు చెప్పిన దానిని మనం దృష్టిలో పెట్టుకొని, తరణోపాయం వెతుక్కోవడం శ్రేయస్కరం.

అయితే భక్తిఅంటే ఏమిటి? భజ్ అనే సంస్కృత ధాతువునకు సేవించడం, పొందడం అని అర్థం. దీని నుంచి భక్తి అనే శబ్దం నిష్పన్నమైనది. భగవంతుని యెడల కృతజ్ఞత చూపడమే భక్తి. భగవంతుడు ప్రకృతిలోని అనేక పదార్థాలను సృష్టించి, మనకు ప్రేమతో అందించాడు. వాటిని అనుభవించడానికి మన శరీర అవయవ నిర్మాణాన్ని శ్రద్ధగా వివిధ రీతులలో సంధానం చేశాడు. మిగిలిన జంతుజాలానికి లేని బుద్ధి అనే శక్తిని అదనంగా సమకూర్చాడు. దానికి ప్రజ్ఞాపాటవాలను జతకలిపాడు. వానితో అనేక సుఖదుఃఖాత్మక క్రియాకలాపాలను చేసుకొంటూ జీవయాత్ర చేసుకోండని ప్రపంచంలోకి వదిలిపెట్టాడు. తాను సృజించిన మానవులకు ఇన్ని సదుపాయాలను కల్పించిన ఆయన ఎంతటి ప్రేమమయుడు? ప్రేమ ప్రేమనే కోరుతుంది. ప్రేమించి ప్రేమించబడాలని ఆయన సంకల్పం కాబట్టి మానవుడు తమవంతు ప్రేమని భగవంతునిపై తిరిగి ప్రదర్శించవలసి ఉన్నది. అలా ప్రదర్శించే మార్గమే భక్తి. నారదుడు తన భక్తి సూత్రాలలో "సా త్వస్మిన్ పరమప్రేమ రూపా" అని భక్తిని నిర్వచించడం చూస్తాము.

నారదుడు తనకు ముందు కొందరు మహాత్ములు భక్తిని ఎలా నిర్వచించారో వివరించాడు. పారాశర్యుడు (వ్యాసుడు) భగవంతుని పూజించే తరించాలని చెప్పాడు. (పూజాదిష్వనురాగ ఇతి పారాశర్యః) గర్గుడు (దేవతల – ముఖ్యంగా యాదవుల పురోహితుడు) భగవంతుని గుణ కథల యెడ ఆసక్తిని చూపడం భక్తి అన్నాడట. (కథా దిష్వితి గర్గః) శాండిల్యుడు (శ్రీకృష్ణునికాలంనాటి ఋషి) భగవంతుని కథలలో మనసారా నిత్యసంబంధం కల్గియుండడం, దానిద్వారా పరమాత్మగతిని సాధించడం భక్తి అన్నాడట. నిత్య భగవత్స్మరణం అన్నమాట. (ఆత్మరత్యవిరోధేనేతి శాండిల్యః) – ఇలా చెప్పి నారదుడు తన అభిప్రాయాన్ని ఇలా నిష్కర్ష చేశాడు. "తదర్పితాఖిలాచారతా, సద్విస్మరణే పరమవ్యాకులతా" (తన దినకృత్యముల

# SUBRAHMANYAM GANTI

## M.D., F.A.A.P

*Kind and gentle care for your child*

**Board Certified in Pediatrics**

Limited to infants, children and adolescents

***906 Oak Tree Road***
***Suite E***
***South Plainfield, NJ 07080***
(908) 822-1181

*OPEN – Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, St. Peters & Robert Wood Johnson Hospitals*

మేలుకీళ్ళను భగవంతునికే అర్పణం చెయ్యడం, ఆయనను ఏ క్షణానసైనా విస్మరిస్తామేమో అని తెగ బెంగపడిపోవడం, మతి పోగొట్టుకోవడమే భక్తి) అని చెప్పి నారదుడు చివరికి "అనిర్వచనీయం ప్రేమస్వరూపం మూకాస్వాదనవత్" అంటాడు. ఒక మధుర పదార్థాన్ని తిని అదెలా ఉన్నదో చెప్పమని ఒక మూగవానినడిగితే అతడు ఎలా చెప్పలేడో అలాగే భక్తి వల్ల కలిగే ఆనందం ఇలాంటిదని ఎవరూ నిర్వచించలేరని తేల్చి చెప్పాడు. భాగవతంలోని కపిలోపాఖ్యానంలో కపిలావతారియైన విష్ణువు తన తల్లియైన దేవహూతితో - మానవులు తమతమ స్వభావానుగుణంగా భగవంతుని భావిస్తారు కాబట్టి భక్తికి ఒకే మార్గం అంటూ ఉండదని స్పష్టపరచడం జరిగింది. (భక్తియోగో బహువిధో మార్గై: భామిని భావ్యతే. స్వభావగుణమార్గేన పుంసాం భావో విభిద్యతే). గీతాకారుడు కూడా "సత్వానురూపా సర్వస్య శ్రద్ధా భవతి భారత" అని పై విషయాన్నే సమర్థించాడు. ఇంకా గీతలో ఆర్తులు ఆర్తితోనూ, జిజ్ఞాసువులు తెలుసుకోవాలనే కోరికతోను, అర్థార్థులు – ఆయా ప్రయోజనాలను పొందే ఉద్దేశ్యంతోను, జ్ఞానులు తరించే కోరికతోను భగవంతుని సేవిస్తారని చెప్పాడు. (చతుర్విధా భజంతే మాం ...). ఇంకా ఈ భక్తి పరాభక్తి, కేవలభక్తి, నిర్గుణభక్తి, సగుణభక్తి, ఐకాంతిక భక్తి, ఆత్యన్తిక భక్తి, ఆహేతుకభక్తి – ఇలా ఎన్నోవిధాలుగా భక్తులచే ప్రదర్శింపబడిన వైనం ఆయా పురాణాలలో కనబడుతుంది.

పై నానావిధ భక్తులలో ఏ విధమైనదైనా ఫలించాలంటే భగవంతుని కృప అవసరం అని నారదుడు "భగవత్ కృపాలేశా ద్వా" అని ఘంటాపథంగా చెప్పాడు. భక్తిభావం కల్గకపోవడానికి కారణం భగవంతుని మాయయే. గీతలో భగవానుడు "దైవీహ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా. మామేవ యే ప్రపద్యన్తే మాయామేతాం తరన్తి తే" అని స్పష్టపఱచాడు. నారదుడు 'కస్తరతి కస్తరతి మాయాం' (మాయను ఎవరు దాటగలరు అని ప్రశ్న వేసుకుని, సమాధానంగా ఇలా అన్నాడు. 1. "యః సంగం త్యజతి" ఎవరు ఇహలోక వ్యక్తులయందును, వస్తువుల యందును ఆసక్తిని విడచునో 2. "యో మహానుభావం సేవతే" (ఎవడు సత్పురుషులను సేవించునో, 3. "నిర్మమో భవతి" (ఎవడు ఇది నాది అనే మమకారాన్ని విడుచునో, 4. "యో వివిక్తస్థానం సేవతే" (ఎవడు ఏకాంతవాసాన్ని కోరునో, 5. "యో లోకబంధన మున్మూలయతి" (ఎవడు లౌకిక వ్యక్తులతో సంబంధాన్ని నిర్మూలనం చేసుకుంటాడో 6. "నిస్త్రైగుణ్యో భవతి" (సత్వరజస్తమో గుణపాశాలను ఎవడు త్రెంపుకుంటాడో), 7. యోగక్షేమం త్యజతి" (ఎవడు రావలసినదానికై ఆశ పడకుండాను, వచ్చినదానిని రక్షించుకోవడం కోసం శక్తిని ఖర్చుపెట్టకుండాను ఉంటాడో) 8. "యః కర్మఫలం త్యజతి" (ఎవడు కర్మఫలముపై అపేక్షను పెట్టుకోడో, 9. "యః కర్మాణి సంన్యస్యతి"(ఎవడు సర్వకర్మలను భగవంతునకే అర్పించుకుంటాడో) 10. "తతో నిర్ద్వంద్వో భవతి" (ఎవడు రాగద్వేషాది ద్వంద్వముల ఉచ్చులో పడడో), 11. వేదానపి సంన్యస్యతి" (ఎవడు వేదాది విద్యలను కూడా –అంటే శాస్త్రవాసనను- విడుస్తాడో), 12. "కేవలం అవిచ్ఛిన్నానురాగం లభతే" (భగవంతునిపై అవ్యాజమైన, ఎడతెగనట్టి ప్రేమను పెంచుకుంటాడో)-- ఈ ద్వాదశసూత్రములను ఆచరణలో పెట్టినవానికే భగవత్ కృపా విశేషం సొంతమౌతుందని సారాంశం.

ఇంక, భక్తిలో వైరభక్తికి కూడా శీఘ్రంగా భగవంతుని ప్రసన్నుని చేసుకునే శక్తి ఉందని రావణ, శిశుపాల, కంసాదుల కథలను బట్టి తెలుసుకోవచ్చు.

అలాగే, తనకు ఎలాంటి జన్మను కలగజేసినా, భక్తి అనే లక్షణాన్ని మాత్రం ఇవ్వమని వాసుదేవుని కుంతి ప్రార్థించడం భాగవతంలో చూస్తాము. చివఱగా ఇలాంటి భావనతోనే శంకరులు చేసిన శివానందలహరీ ప్రార్థనతో ఈ వ్యాసాన్ని ముగించు కుందాము.

"నరత్వం, దేవత్వం నగవనమృగత్వం మశకతా,
పశుత్వం కీటత్వం భవతు విహగత్వాది జననం
సదా త్వత్ పాదాబ్జస్మరణ పరమానందలహరీ
విహారాసక్తం చేద్ హృదయమిహ వింతేన వపుషా."

(ఓ శంకరా, నీవు నాకు నీ పాదాబ్జాలను స్మరించే పరమానందాన్ని కలుగజేసే పక్షంలో నాకు నరత్వమే ఇచ్చినా, దేవత్వమే ఇచ్చినా, నగవనాల్లో మృగత్వాన్ని ఇచ్చినా, లేక పశుత్వాన్నో, కీటత్వాన్నో ఇచ్చినా లెక్క చెయ్యను. ఇలాంటి జన్మను ఇచ్చావేమని బాధ కూడా పడను సుమా అని తాత్పర్యం).




# LAW OFFICES OF JANETHA R. KANCHARLA

## SERVICES AVAILABLE

- Business Immigration
- Family Based Immigration
- Consular Processing
- Immigrant Visas
- Non-Immigrant Visas
- Naturalization

## IMMIGRATION SOLUTIONS THAT WORK FOR YOU.

The Law Offices of Janetha R. Kancharla is located in Herndon Virginia / Washington DC. Firm handles a variety of immigration matters, including employment and family based cases, as well as the areas of adjustment of status and naturalization.

AILA

The mission of the Law Offices of Janetha R. Kancharla is to continue to provide our clients with the highest level of personal and professional service for their Immigration needs. Please contact us to discuss any specific situation to see how we may be able to assist in reaching a resolution.



13800 COPPERMINE RD, SUITE # 177, HERNDON, VA 20171
PHONE: (703) 880-6409

EMAIL: JANETHA@JANETHALAW.COM

WWW.JANETHALAW.COM

## స్నేహ వాసంతిక

**భైరవభట్ల కామేశ్వరరావు**

కాసేపు,
మాటల నట్టేపెట్టి
మౌనపుటత్తరు సీసా
మూత విప్పుదాం
ఆ పరిమళం
ఇద్దరి ముకుపుటాలనీ
ఒకేసారి తాకుతుంది
ఎన్నో ఏళ్ళుగా మనం
కట్టుకున్న
అడ్డుగోడలకి
ఎన్నేసి
కన్నాలున్నాయో!
అప్పుడర్థమవుతుంది
గుండెల్లో
కమ్ముకున్న
మంచుతెరలు
మెల్లగా కరిగిపోతాయి
గాల్లో తేలుతూ వచ్చి
మధుమాసం
మనలని
చుట్టేసినట్టవుతుంది
నిజం! నన్ను నమ్ము
ఇద్దరి పెదాలపైనా
సిరిమల్లె
విచ్చుకుంటుంది

## తెలుగు తల్లి

**సుధ తెన్నేటి**

ఆ తరళ కాంతి పుంజంలో
సంస్కారం ప్రతిబింబిస్తోంది
సంస్కృతి రూపెత్తుతోంది
సరికొత్త హావభావ భంగిమలూ
లాస్యం చేస్తున్నాయి.
ఎవరో ఈ మనోహరి సుందరి!
ఆ నడల హొయలు
ఆ నుడికారం లయలు
మరులు గొల్పు
మందహాస రుచులు.
వెన్నెల చల్లదనం
కర్పూరం తెల్లదనం.
అందాలకే అందమైన ఆ చందం
"ఎవరమ్మా! నువ్వు? విద్యుల్లతవా?
విరబూసిన నందనవనివా?" అన్నాను
"కాదమ్మా! వీధుల్లో
ఆడుతూ పాడుతూ
తిరిగేనను చిన్నప్పుడు చేరదీసి
నన్నయ్యగారు పెంచారు.
తిక్కనాది పెద్దలు దీవించారు.
వాగ్గేయకారు లాదరించారు.
రాజులు సన్మానించారు
ఆధునిక మహాకవులు నాలో
కొత్త ఉపిరులు ఊదారు
పత్రికలే బతికిస్తున్నాయి నేడు నన్ను
తెలుగు కన్యకను నేను".
ఒక్క క్షణం నిర్ఘాంతపోయి చూశాను
ఉల్లాసం మదిలో వెల్లువలై పెల్లుబికింది
కనులు పరవశించి పోతున్నై
ఒడలు పులకరించి పోతున్నది.
అప్పటి దాకా గమనించలేదు నేను
ఆ వదన మండలంలోని
విషాద రేఖల తెన్ను
"ఏమమ్మా! నా తెలుగు తల్లీ!
ఎందుకలా ఉన్నావు?" అన్నాను .
"ఏమనాలి బిడ్డా! నా సంతతి
నన్ను కానడం లేరు.
తెలుగు విభులు నేడు
ఆంగ్లం మోజులో ఉన్నారు .
అధికార మత్తులైనారు.
విద్యాలయాలవారు
దూరం తరిమేస్తున్నారు.
విషాదం కాక ఏముంది?
ఏది చూసి సంతోషించను?
నీవు నన్ను తలుస్తుంటే
తెలుగు కవిత రాస్తుంటే
చూదామని వచ్చాను
ఆశీర్వదించిపోదామని వచ్చాను
ఉంటే గింటే మళ్ళీ వస్తాను"
అంటూ వెనుదిరిగింది
అమరవాణి వమ్మా నీవని
ఆశ్వాసించాలనుకున్నాను .
ముఖం త్రిప్పి చూశాను
ఒంటరిగా ఉన్నాను
గుండె గాయమైంది,
మనసు కూల బడింది!

*** *** *** ***

భర్త భార్యను ప్రేమించే పద్ధతికి, భార్య భర్తను వేదించే పద్ధతికి సరైన నిర్వచనం :- *"పెళ్ళయ్యే క్షణం దాకా ఆడది బెల్లం ముక్క - ఆ క్షణం నుంచి అదే ఆడది అల్లంచెక్క, అది నీ పీకనొక్క" ఇది ప్రముఖ సినీ దర్శకుడు జంధ్యాల వువాచ. ( అంతర్జాలం నుంచి ఎత్తేసినది)*

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance** **High Customer Satisfaction**

- Tax Planning and Preparation
- Accounting and Auditing Services
- New Business Setup
- Financial Statements: Compilations, Reviews & Audits
- Sales Tax and Payroll Tax Returns
- Financial and Compliance Services for Government Programs
- For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits

CALL ME AT 732-539-0924

This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:
Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center
JFK Medical Center ▪ Somerset Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(908) 927-1155

## అమ్మకు బహుమాన హారం

**ఝాన్సీ యలమంచి (యు. ఎస్. ఆర్మీ  మదర్)**

విరిసే పువ్వులు కురిసే జల్లులు
ఎగసే అలలు ఎగిరే గువ్వల కోసం
పసిప్రాయంలో పరుగులు తీస్తే
పాలబుగ్గలను ముద్దాడి మురిసాను ఆనాడు
బాల్యంలో బంగారు బాబు పై
పాఠశాల  పోటీ పరీక్షలలో పతకాలు
పదుగురి ప్రశంసలు పొందిన నాడు
పరవశించి హృదయానికి హత్తుకున్నాను ఆనాడు
నా కలల్ని నిజం చేస్తూ
అగ్రరాజ్య ఉత్తమ విశ్వవిద్యాలయం నుంచి
ప్రజ్ఞ తో  పట్టభద్రుడవయి నీ ఆశయ సాధనకు
నా ఆశీస్సులడిగి  హారం బహూకరించావు ఆ నాడు

లక్షలార్జన కాదు నీ ధ్యేయం మానవతా మహోన్నతికి
రక్షక దళ సేవే నీ తక్షణ కర్తవ్యమని ఎండా వానల్లో
కొండా కోనల్లో ఎడారి దారుల్లో ఆగనిది నీ పయనమని
ఆత్మస్థైర్యం తో నిస్వార్ధంతో పృధ్వీ కిరణమై సాగావు ఆనాడు
కన్నతల్లిగానే కలత చెందినా
కన్నీరు చిందినా
మమతల పన్నీరు గా
మరల్చుకుంటూ
శతకోటి అభినందనలతో
యీ కవితగా మలచి
నీ త్యాగశీలతకు పుత్రోత్సాహంతో
పొంగిపోతున్నాను ఈ నాడు

***   ***  ***   ***

## పాపం పీటర్

**డా. చింతపల్లి గిరిజాశంకర్**

1964 సంవత్సరం అంటే నేను గుంటూరు మెడికల్ కాలేజ్ లో ఫైనల్ ఇయర్ లో వున్న రోజులు. ఎగ్జామ్స్ దగ్గిరకొస్తున్నాయి. అంటే వేసవికాలం ఎండలు మండుతున్నాయన్నమాట. మండే ఎండలు, శ్రీరామనవమి ఉత్సవాలు,మా పరీక్షలు అన్నీ ఒకేసారి

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

**VENKAIAH DAMA MS PE. CLU. ChFC**

143-02 45· AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

**(In Financial Services since 1976)**



**TAX SAVINGS and/or DEFERRALS**

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

వచ్చేవి. బయట వుత్సవాల పందిళ్ళలో రాత్రింబగళ్ళు పాటల కురుక్షేత్రం. “సీతారాముల కళ్యాణం చూతము రారండీ “ అనే సినిమా పాట, మూడు లేక నాల్గవ కృష్ణుడు నారి సా ... రించి పాడే పద్యాలు, వూకదంపుడు వుపన్యాసాలు, మధ్య మధ్య ట్యుటోరియల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఇచ్చే హెచ్చరికలు మా చదువుకు ఆటంకాలు. అయినా అట్లాగే అలవాటు పడ్డాము. ఎట్లాగోట్లా ఈసారి పాస్ అయితే మరికొన్ని సంవత్సరాల దాకా పరీక్షలు వుండవు. ఆటవిడుపు. హాయిగా ఎంజాయ్ చెయ్యచ్చు. పైగా హౌస్ సర్జన్సీ లో కొంత జీతం గూడా ఇస్తారు. మొట్టమొదట సంపాదన ... తలుచుకుంటే ఇప్పటికీ ఒళ్ళు పులకరిస్తుంది.

డాక్టరీ చదువుకి, నదీ ప్రవాహానికి చాలా సాపత్యాలున్నాయి. గంగానది “ ఆకాశంబునుండి ... శంభుని శిరంబందుండి ... శీతాద్రి నుండి“ చివరికి వూరి మురిక్కాలవల్లో ప్రవహించినట్లు ఎంబీబీఎస్ లో చేరినప్పుడు నూటయాభై మంది చేరతాము. ఇంతకుముందు తప్పినవాళ్ళు (వీళ్ళని ‘రిఫరేడ్స్’ అంటారు. ఎందుకాపేరు వచ్చిందో తెలియదు) అంతా కలిసి రెండువందల యాభై మంది వుండేవాళ్ళం. ఎనాటమీ డిసెక్షన్ హాల్ లో నదికి ఆనకట్ట కట్టినట్లే ఇక్కడ సెకండ్ ఇయర్ కి ఆనకట్ట కడతారు. ఆరోజుల్లో ఎనాటమీ డామ్ దగ్గరే డెభ్బై శాతం ఆగిపోయేవాళ్ళు. తర్వాత అక్కడక్కడ చిల్లర మొల్లర ఆనకట్టలు అవీ తప్పించుకుని ఎక్కడా “తప్పిపోకుండా“ హౌస్ సర్జన్ మహాసముద్రంలో కలిసినది ముప్పై అయిదు మంది వున్నాము. దారిపొడుగునా చిన్న చిన్న సెలయేళ్ళు కలిసినట్లు, ఈ రిఫరేడ్స్ కలుస్తూ వుంటారు. అలాగ నూటయాభై తో మొదలై చివరికి మూడువందల మందిదాకా నా క్లాస్మేట్స్ అని చెప్పుకోవచ్చు. అందులో కొందరు గుర్తుంటారు, కొందరు అనామకులై పోతారు. కొందరు చనిపోయారుకూడా . అందులో ఎప్పుడూ మరువలేని ”సదరు” క్లాస్స్ మేట్స్ లో పీటర్ ఒకడు. వీడు ఎనాటమీ ఆనకట్ట దగ్గిర ఇరుక్కుపోయిన నీరు. ఆతర్వాత పరిచయాలు చాలా తక్కువే. అప్పుడప్పుడు కాలేజ్ లో కనపడే వాడు అంతే. ఆరోజుల్లో మేము పొద్దుట హాస్పిటల్ కి వెళ్ళి మధ్యాహ్నం కాలేజ్ లో లెక్చర్స్ కి వెళ్ళేవాళ్ళం. మధ్యలో భోజనానికి హోటల్ కి సైకిల్ మీద ప్రయాణం. వడగాలి ... దవడ పగిలే ఎండ. ఆనందభవన్ లో సుష్టుగా తిని క్లాసుకి వెళ్ళగానే ఫాన్ కింద మంచి నిద్ర.

ఎప్పటిలాగే ఒకరోజు నేనూ, నా క్లోజ్ ఫ్రెండ్ సీతారాముడు సైకిల్ మీద హాస్పిటల్ నుంచి కాలేజ్ కు బయలుదేరాం. సీతడు

ఒక బాంబు లాంటి వార్త పేల్చాడు. "**పీటర్ చచ్చిపోయాట్ట**". ఒక్క సారి గుండె గతుక్కు మన్నది. అందుకనే కాబోలు చాలాకాలం నుంచి కనబట్టం లేదు. మేము సెకండ్ ఇయర్ పాస్ అయినప్పటి నుంచి వాణ్ణి క్లాస్ లో గాని హాస్పిటల్ లో గాని కలుసుకునే అవకాశం లేదు. కానీ కాలేజీకి వచ్చేటప్పటికి అక్కడ గేట్ దగ్గరో లేకపోతే నాయరు కాంటీన్ లోనో తటస్థ పడేవాడు. పీటర్ ని ఒక్కసారి చూస్తే మర్చిపోలేరు. కొంచెం పొట్టిగా, నల్లగా, అప్పటికే తెల్లబడిన మేకుల్లాంటి బిరుసు షార్ట్ హెయిర్. అందరం తెల్ల చొక్కాలు, పాంట్లు వేసుకున్నా వాడి నల్లటి నలుపు రంగు బాక్ గ్రవుండ్ లో పీటర్ దుస్తులు టినోపాల్ కంపెనీ కమర్షియల్ లాగా ప్రకాశవంతంగా వుండేవి. ఎక్కువ మాట్లాడేవాడు కాడు. కానీ మోహంలో ఎప్పుడూ  చిరునవ్వు. ఎంతమంది ఎన్ని జోకులు వేసినా, ఎంత ఎగతాళి చేసినా అదే నవ్వు! కాలేజ్ ఫంక్షన్స్ లో ఆర్కెస్ట్రా లో కనబడేవాడు. తెల్లని బట్టల్తో కప్పబడిన నల్లటి శరీరంతో... తెల్లని జుట్టుతో లైట్ల కాంతిలో మెరుస్తుండేవాడు. కరెంట్ పోతే వాడి టినోపాల్ దుస్తులు దెయ్యపు నీడ లాగ వుండేవి! హాస్పిటల్ లో బయలుదేరి ఇద్దరం వాణ్ణి గురించి తలుచుకుంటూ ... దారిలో హోటల్ లో ఏమి తిన్నామో కూడా గుర్తులేదు. అక్కడినించి మళ్ళీ సైకిల్  మీద  కాలేజీకి వచ్చాం, వాడి గురించే మాట్లాడుకుంటూ. వాడి వాలకం, మెడికల్ కాలేజ్ చదువు.... వాడి ప్రేమ కధలూ ...అవీ ఇవీ .....కాలేజ్ గేట్ లోపలికి వచ్చి  సైకిల్ స్టాండ్ వైపు వెళ్తున్నాము. అక్కడ ఆశ్చర్యం! అద్భుతం! అక్షరాలా పీటర్ నిలబడి వున్నాడు! తెల్లటి ప్యాంటు ... తెల్లటి షర్ట్. అదే చిరునవ్వు. ముందు షాక్ తిన్నాము. తర్వాత మేల్కొని దగ్గరకెళ్ళి వాడ్ని పలకరించాం. ఎప్పటిలాగానే మాట్లాడాడు. నేను సూక్ష్మ బుద్ధితో నా బ్రిలియంట్ బుర్ర వుపయోగించి ఎందుకైనా మంచిదని వాడి పాదాలు చూసాను. మామూలుగానే వున్నాయి. వెనక్కితిరిగి లేవు. ఇద్దరం వాడ్ని అతి ప్రేమతో కావలించుకుని కన్నీళ్ళు కార్చినంత పనిజేసాం. వాడు కొంత బిత్తరపోయాడు మా ఎనలేని ప్రేమాభిమానాలు చూసి. తేరుకున్నాక నవ్వాపుకోలేక పగలబడి డొక్క నొప్పిపుట్టేలాగా నవ్వుకున్నాం. వాడి దురవస్థ చూసి వాడికి కూడా చెప్పాం పూసగుచ్చినట్లు మధ్యాహ్నం జరిగిందంతా! పీటర్ కూడా గట్టిగా నవ్వాడు. ముఖ్యంగా నేను వాడి కాళ్ళు చూసిన సంగతి చెప్పాను. వాడు పగలబడి "వికటాట్టహాసం" చేసాడు. ఈ సందడిలో ఫస్ట్ అవర్ క్లాస్ కాస్తా "హరి గోవింద గోవింద" అయ్యింది! సరే సెకండ్ అవర్ అయినా సొమ్ము చేసుకుందామని వాడికి బై చెప్పి ఎంతో సంతోషంగా సైకిల్ స్టాండ్ వైపు వెళ్తున్నాం. మనసులో చాలా సంతోషంగా అనిపించింది పీటర్ బతికున్నందుకు. ఇంతలో వెనకనుంచి పీటర్ గొంతు వినబడింది. "మా మతంలో దయ్యాలకు పాదాలు వెనక్కి తిరగవు" అని. వులిక్కిపడి వెనక్కి తిరిగి చూద్దుము కదా, **అక్కడ పీటర్ కనిపించలేదు. (బాబోయ్ !!!)**

ARE YOU OR YOUR FAMILY MEMBERS SUFFERING FROM SEIZURES OR FITS?
HAVE YOU BEEN DIAGNOSED WITH EPILEPSY?
I CAN HELP.

**GAUTAMI K. RAO, MD**

**MEDICAL DIRECTOR, COMPREHENSIVE EPILEPSY UNIT**
**ASSISTANT PROFESSOR OF EPILEPSY**
**BOARD CERTIFIED NEUROLOGY**
**JFK NEUROSCIENCES INSTITUTE**
**EDISON, NJ 08818**
**732-321-7010**

**APPOINTMENTS AVAILABLE IMMEDIATELY. CALL TODAY!**

We offer comprehensive epilepsy evaluations, at our LEVEL 4 epilepsy center, including state of the art neuroimaging, neuropsychological evaluations and epilepsy surgery.

HELP US TO HELP YOU CHANGE YOUR LIFE FOR THE BETTER
**LANGUAGES: TELEGU, HINDI, FRENCH, ENGLISH**

# Telugu Fine Arts Society

invites you for

# Sankranthi Celebrations

Sunday, January 27, 2013

At Sri Venkateswara Temple Auditorium, 1075 Route 202/206, Bridgewater, NJ 08807

**(An Exclusive Program for Children)**

*Eligibility: Parents of participants should be TFAS members by Jan 15th, 2013*







**Competitions in following categories**

- Rangoli
- Fancy Dress
- Small Skits
- Debating
- Telugu Text Reading
- Bommala Koluvu
- Telugu Poem Recital

**Open Participation in following Categories**

- Any Vocal (Classical, Folk, Light music)
- Any Dances (Classical, Semi-classical, Folk and Movie)
- Any Instrumental Music

Light Lunch will be served

**General Admission Donation: $5** (Free admission for participants in competitions))

**Participation Donation: $5** (for the on-stage performances only)

Winners of competitions will receive prizes.

For more details please call, or visit TFAS Home Page@ http://www.tfasnj.org

Contact Bindu at events@tfas.net or 732-609-1836, Kanaka at youth@tfas.net or 908-720-5050

## శ్రీ గురజాడ వేంకటఅప్పారావు

**భావరాజు భారతి**

తెలుగు కళా సమితి ఆధ్వర్యంలో నవంబరు ౧౦, ౨౦౧౨ న శ్రీగురజాడ వేంకటఅప్పారావుగారి 150వ జయంతుత్సవం అత్యంత వీనుల విందుగా జరిగింది.

ఈ సాహితీ సమావేశం శ్రీమతి ప్రభ రఘునాథ్ గారి ప్రార్థన గీతంతో మొదలైనది. తరువాత శ్రీ గురజాడ వారి ప్రసిద్ధికెక్కిన "దేశమును ప్రేమించుమన్నా" గేయం, శ్రీమతి ఉష ఆకెళ్ళ పాడడమే కాదు, సభలోని శ్రోతలంతా వినసొంపుగా బృందగానం చేశారు ఉత్సాహంతో.

మొదటి ఉపన్యాసకులు, శ్రీ ఊటుకూరి విజ్ఞానేశ్వర కుమార్. వీరు "కన్యాశుల్కం – ఒక పరిశీలన" అంశంపై మాట్లాడారు. "కన్యాశుల్కం" హాస్య రచన అయినా, శ్రీ గురజాడవారు కన్యాశుల్కమనే దురాచారం గురించి ఆనాటి సమాజానికిచ్చిన సందేశం అన్నారు. వంద సంవత్సరాల తరువాత ఈనాటి సమాజంలో ఆనాటి "కన్యాశుల్కం" రచన ప్రభావాన్ని గురించి ఉపన్యాసంలో చెప్పారు. రెండవ ఉపన్యాసకురాలు, శ్రీమతి జననీ కృష్ణ. వీరు శ్రీ గుర జాడ వారిని రచయితగా విమర్శించారు. కన్యాశుల్కంలో గిరీశం పాత్రనేకాక, మిగిలిన పాత్రలను వాటి ప్రత్యేకతను, గురజాడవారి భాషా ప్రయోగం గురించి ప్రసంగించారు. మూడవ ఉపన్యాసకురాలు, శ్రీమతి యేలూరిపాటి అపర్ణ. వీరు "గురజాడ రచనలు – పోకడలు" అన్న అంశంపై ప్రసంగిం చారు. శ్రీ గురజాడ రచయితగా, పండితుడిగా, మొదటి దేశ భాషా సంస్కర్తగా మనం చిరకాలం గుర్తుంచుకోవాలన్నారు. నాల్గవ ఉపన్యాసకురాలు శ్రీమతి బోగా మనోహర. వీరు గురజాడవారి గొప్పతనం, వారి రచనల వల్ల మానవులలో వచ్చిన మార్పుల గురించి చెప్పారు.

శ్రీ ఉప్పల అనంత సుధాకర్ ఈనాటి సభకు తగినట్టుగా, "క్రాంతదర్శి గురజాడ 150వ జయంతుత్సవం నేడు" అని చాటే ప్రత్యేక సంచికనందించారు. శ్రీ గురజాడవారి ముఖ చిత్రం, "దేశమును ప్రేమించుమన్నా" అన్న గేయం, "గత చరితకు గురజాడ" అన్న వ్యాసంతో సంచికకు మరింత వన్నె తెచ్చింది. ఈ సంచిక tfas.net లో తప్పక చూడండి. "దేశమును ప్రేమించు మన్నా" అన్న గేయముతో మొదలయి, శ్రీ గురజాడవారి "మనిషి" గేయం, శ్రీ ఓరుగంటి కృష్ణ అర్థయుక్తంగా చదవడంతో కార్యక్రమం ముగిసింది.

శ్రీ గురజాడవారి అద్వితీయమైన రచన చలనచిత్రంగా "కన్యాశుల్కం" 1957లో విడుదలైనది. ఈనాడు కుడా మనస్సుని కదలించే "పుత్తడిబొమ్మ పూర్ణమ్మ" కథ, గిరీశం అన్న "డామిట్! కథ అడ్డం తిరిగింది" లాంటి వాక్యాల్ని, కథలోని మిగత సంభాషణలను, ఆ పాత్రలను, నటీనటుల చాతుర్యాన్ని తలచు కొంటూ ఆనాటి సభ విజయవంతంగా జరిగింది.

ఈ కార్యక్రమం కూర్చినవారు, శ్రీమతి కాశీనాధుని రాధ, భావరాజు భారతి. గురజాడ వారి గురించి పోస్టర్ ప్రదర్శన చేసినది భావరాజు భారతి, బానర్ చేసినవారు కాశీనాధుని రాధ.

*** *** *** ***


**With Compliments from:**

Cosmic
Stone & Tile Distributors
475 Jersey Avenue, New Brunswick, NJ 08901
Tel: (732) 937 5400 Fax: (732) 937 6969 www.cosmicstone.com

**Wholesale distributors of:**

***Slabs & Tiles of granite, marble, onyx, crystal glass & engineered stone &***
***Tiles of polished or glazed porcelain, ceramic & concrete***

# "మరో ప్రపంచం"

"వేమూరి క్రిష్ణమోహన్"

జీవితంలో మలుపులు ఎప్పుడు ఎలా సంభవిస్తాయన్నది మనం తెలుసుకోలేని అనుభూతి. నిశ్చితంగా గడిపే నా జీవిత ప్రయాణం హఠాత్తుగా ఒక రోజు అమెరికా దేశానికి పరుగు తీసింది. హాయిగా ప్రొద్దున్నే తాపీగా పేపరు చదువుతూ, వాకిట్లో బెంచిమీద ఒత్తిగిల్లి కాఫీ చుక్క చుక్క రుచి అనుభవిస్తున్న నాన్నగారి హాస్యంతో మొదలైన రోజు నా అమెరికా ప్రయాణంతో, పూర్తిగా మారింది. ఏమండీ మీ వాడు అమెరికా వెళ్ళుతున్నాడటగా అన్న ప్రక్కింటి సుందరంగారి ప్రశ్నకి ఉలిక్కిపడి, త్రిశంకు స్వర్గంలో ఊగుతున్న నాకు నా కర్తవ్యం గుర్తుకొచ్చింది. పెట్టెలో అన్నీ సర్దుకున్నావా అన్న అమ్మ మాట చెవుల్లో మారుమోగుతూనే ఉంది. విమానాశ్రయానికి వెళ్ళే వేళ అయింది. ఇక బయలుదేరాలి అన్న అన్నయ్య పిలుపుతో, విచారం ముంచుకొస్తుంటే, ఆపుకోలేక, మ్రింగలేక పెట్టెలు కారులో ఎక్కించి, టాటా, బైబైలతో విమానాశ్రయానికి ప్రయాణం సాగించాము. ఇక అక్కడి హడావిడి - పెట్టెల బరువు గమనించే గుమాస్తా "ఈ పెట్టె మూడు కిలోలు ఎక్కువ బరువుంది, తగ్గించండి అన్నాడు. ఆ సర్దుడులో నేను మునిగియున్న సమయంలో న్యూయార్క్ ప్రయాణీకులు వెంటనే సెక్యూరిటీ చెక్‌కి పోవలెనని ఆదేశం వినపడింది. ఈ తొందర పాటులో ఏది ఎక్కడ పెట్టాలో తెలియని అయోమయంతోకూడిన ఆందోళన రేగింది. కౌంటర్ ముందు పాస్‌పోర్టుతో నిలుచున్న నాకు స్నేహితులు, అన్నయ్యలు, అమ్మ, నాన్నగారు "అన్నీ జాగ్రత్త, ప్రయాణం బాగా సాగుతుందిలే" అని ధైర్యం చెప్పారు. అక్కడ ఉన్న ఆఫీసర్‌గారు "న్యూయార్క్ ఎందుకు వెళ్ళుతున్నారు," అన్న ప్రశ్నతో ఉలిక్కిపడి, "ఉద్యోగరీత్యా" అని సమాధానం చెప్పాను. అటు కన్వేయర్ బెల్టుపైన పెట్టెలు వెళ్ళుతుండగా అందరికి "బైబైలు" చెప్పి, ముందుకు నా ప్రయాణం సాగించాను. ఆ క్షణంలో కాని అర్థంకాలేదు, అమ్మ-నాన్నలను వదిలి సప్త సముద్రాలు దాటి దూర ప్రయాణం సాగిస్తున్నానని. చిన్నప్పటి చందమామ పుస్తకంలో చదివిన కథలని గుర్తు చేసుకొని విమానంలోకి ప్రవేశించాను. ఆ కథల్లో వివరించిన సప్తసముద్రాలు దాటిన వీర రాజకుమారుల గాథలు గుర్తు చేసుకొంటున్న సమయంలో విమానం ఆకాశంలోకి తరుముకున్నది.

బడలికతో నా సీటులోనే నిద్రాదేవి ఒడిలోకి జారిన నాకు, ఎవరో భుజం తట్టినట్లనిపించి, ఉలిక్కి పడి లేచాను. చిరు నవ్వుతో భోజనంతో నిలుచున్న Air-hostess ని చూసి అర్ధరాత్రి అంకమ్మ శివాలేమో అనుకుంటూ, "అవునూ యిది ప్రయాణం గదా," అని సర్దుకుని, భోజనం ముగించాను. ఏదిఏమైనా మనస్సులో మాత్రం ఆవేదన, అయిన వాళ్ళందరిని వదలి వచ్చానన్న తలంపు: ఇంతలో ప్రక్క సీట్లోని ప్రయాణికుడు ఏమీ పట్టనట్టు గురకలు కొడుతూ, నా మీదకి తన తలని జార్చాడు, ఏంతోచక, Air-hostess - Steward లతో కాస్త బాతాఖానీ కొట్టి తిరిగి నిద్రలోకి జారాను.

"గుడ్ మార్నింగ్", అన్న పదం వింటూనే ఉలిక్కిపడి లేచి యిదేమిటి విమానంలో కూర్చున్నానని ఆశ్చర్యంతో సతమతమై "ఓహో అమెరికా ప్రయాణం కదా" అని కుదుటపడ్డాను. "ఏం బాబూ, మొదటి సారియా" అని ప్రక్కనే కూర్చున్న ప్రయాణికుడు అడగగా, "అవునండీ" అన్నానో లేదో ఇక తూగలేని ప్రశ్నలు మొదలు - "మా అమ్మాయి డాక్టరు", అని ఒకరు, "మా అబ్బాయి Wall - Street లో, పనిచేస్తాడు" అని యింకొకరు, బొంబాయిలో విమానం ఎక్కిన పటేలు మహాశయులు "మీ అందరికంటే ముందు అమెరికాలో స్థిరపడింది మేము", అన్న చూపుతో కిలకిలలాడారు.

న్యూయార్క్ విమానాశ్రయంలో తెల్లవారు జామున దిగిన నాకు మరో ప్రపంచం కనిపించినట్లయింది. బారులు తీర్చిన జనంతో నిండిన సెక్యూరిటీ చెకప్, అన్ని ప్రశ్నలకు జవాబులు చెప్పి, పాస్‌పోర్టు స్టాంపింగ్‌తో బయటపడిన నాకు ఒక నిముషం మరో ప్రపంచం అనుభూతి ఆనందం, కాని ఏదో తెలియని ఆవేదన, కలిగినాయి.

"ఎలా అయింది ప్రయాణం" అన్న మా ఉద్యోగరీత్యా స్నేహితుని ప్రశ్నతో ఈ లోకంలోకి వచ్చాను. వసతి గృహానికి బయలుదేరిన నాకు దారి పొడుగునా అంతులేని వాహనాలు, విశాలమైన రహదారులు ఆశ్చర్యంగా చూస్తూ, అలసటతో నిద్రలోకి జారాను. నన్ను వసతిగృహంలో దింపిన స్నేహితుడు, "గదికి ఇద్దరు", అని సూచించి, తన దారిన వెళ్ళాడు. ప్రొద్దున్నే అమ్మకాఫీ త్రాగే నాకు "ఇదేం బాధరా బాబూ" అనిపించి ఎలాగో రెండు రోజులు గడిపిన తరువాత, ప్రక్కనే ఉన్నవానితో, "ప్రొద్దున్న టిఫిన్ ఎక్కడ దొరుకుతుంది", అంటే అతడు నవ్వి - "సీరియల్ వగైరాలు నీవే చేసుకు తినవచ్చును". అని అన్నాడు. డంకిన్ డోనట్టు, బేగిల్, సీరియల్ జీవితం మొదలయింది, వసతిగృహం మేనేజరు మూడోరోజున, "నీవు సోషల్ సెక్యూరిటీ కార్డుకు దరఖాస్తు పెట్టుకోవాలి పదినిమిషాల్లో బయలుదేరు అన్న పిలుపుతో గబగబల నా అమెరికా జీవితం మొదలయింది.

సోషల్ సెక్యూరిటీ ఆఫీసరు నన్ను చూసి రెండు వారాల్లో ఇంటికి నీ నంబర్ వస్తుంది అన్నాడు, వసతి గృహానికి తిరిగి వెళ్ళాం. ఇంటి బయట, ఇంటి లోపల, బాత్‌రూమ్‌లో ప్రతిచోట నియమాలే, విచ్చలవిడిగా అమ్మ పెట్టే తిండి, నాన్నగారు ఇచ్చే చిల్లరడబ్బుతో జల్సాగా బ్రతికే వారికి నిజంగా ఇదొక మరోప్రపంచమే. ఈ దేశం ఒక రకంగా మన జీవితాన్ని పూర్తిగా మార్చి వేస్తుందనిపించింది. 'కష్టేఫలే' అన్న వాక్యం గుర్తుకువచ్చి, నా బాధలు మొదలాయెనే అని స్నానంగదిలో నా గానకచేరి మొదలు పెట్టాను. వసతిగృహం మేనేజరు "నీకు కారు నడపడం వచ్చా" అన్నాడు. కారు డ్రైవింగు నేర్చుకుందామని కారు ఎక్కిన నాకు కుడిప్రక్కన ఉన్న కారు చక్రం (Steering Wheel) విచిత్రంగా అనిపించింది. బిక్కు బిక్కుమంటూ, ప్రాణం గుప్పిట్లో పెట్టుకుని, కారు నడపడం మొదలు పెట్టాను. అక్కడి నుంచి లైసెన్సు పరీక్ష, డ్రైవింగ్ పరీక్ష, ఇలా మొదలయిన అమెరికా జీవితం. ఒకటిన్నర నెలల తరువాత కారులైసెన్సు, సోషల్ సెక్యూరిటీ కార్డు (అంటే మన ఐడెంటిటీ కార్డు), బ్యాంకు అకౌంట్‌లతో అమెరికా నిజ జీవితం ప్రారంభం అయింది. ఇదొక రకంగా యాంత్రిక జీవితం అనిపించింది. ప్రొద్దున లేచిన మొదలు రాత్రి, నిద్రించే వరకు కాళ్ళకి చక్రాలున్నాయి అన్నట్లు తోచేది పరుగే పరుగు, జీవితమే ఒక పరుగు.

ఇంతలో నేను పనిచేసే ప్రాజెక్టు (అంటే ఉద్యోగం) ఖాయం

అవడంతో వృత్తిగతమైన నా అమెరికా జీవితం మొదలు - NRI ముద్ర భాయం అని సంతోషపడ్డాను. ఈ దేశంలో నా అనుభవం పురస్కరించుకొని, నాలో చెలరేగిన ఒక పద సంకలనం క్రింద సమర్పిస్తున్నాను.

ముందుంది మరో ప్రపంచం
ఎగుడు దిగుడుల ప్రయాణం
జారనీకు నీ గౌరవం;
మేరలేని నీ పౌరుషం
చూపు మంటుంది ప్రపంచం
ఈ జీవితం నీ సొంతం

చేరనీకు అలసత్వం;
తిరిగి రాదు కాలం
ఎదురుకో కుతంత్రం
ప్రయోగాలు మన సొంతం
తీర్చగలది ప్రభుత్వం
ప్రయత్నాలు మన ధర్మం

ఫలితాలో దైవఫలం
నీ ఉద్యోగం దాతల
లక్ష్మణరేఖ నతిక్రమిస్తే
తిరుగు_ప్రయాణం ఖాయ
సరిగమ పదనిసలంటూ
మరచిపోకు నీ దేశం

విడువకు నీ ఆశయం
పట్టుదలే దిట్టతనం
ఉట్టికెగురు మొట్టమొదట
ఎగరగలవు ఆకాశానికైనా-
ఉంటే ధైర్య సాహసాలు నీలో
నిజ మది ఎట్టి పరిస్థితినైనా!

***   ***   ***

## అతి వేగంగా పోయే రైళ్ళు

డా. గవరసాన సత్యనారాయణ

ప్రపంచంలోనే మొదటి రైలు ఇంగ్లాండులోని స్టోకన్ – డార్లింగ్టన్ నగరాల మధ్య 27 సెప్టెంబర్ 1825, తేదీన నడిచింది. ఆవిరితో నడిచే యంత్రం (స్టీం ఇంజిన్) రాక ముందు ఇనుప పట్టాలపై వెళ్ళే బళ్ళను గుర్రాలతో లాగించేవారు. పశ్చిమ డర్హం లో వున్న బొగ్గు గనులనుండి తవ్వి తీసిన బొగ్గును బళ్ళలో నింపి సముద్ర తీరంలో వున్న స్టోకన్ నగరానికి తీసుకు వచ్చేవారు. గుర్రపు బళ్లమీద తెచ్చిన బొగ్గు ధర హెచ్చుగా వుండేది. ఎప్పుడయితే ఆవిరితో నడిచే యంత్రమును వుపయోగించి బొగ్గును రవాణా చేసారో అప్పుడు బొగ్గు ధర బాగా తగ్గింది. ఇతర దేశాలకు తక్కువ ధరకు ఎక్కువ బొగ్గు రవాణా చెయ్యాలి అంటే వేగముగా నడిచే రైలు కావసివచ్చినది. రైలు మార్గము వేసిన వంద సంవత్సరాలకు గాని వేగముగా పోయే రైలు రాలేదు. గంటకు 56 కిలోమీటర్ల వేగముతో 15 సెప్టెంబరు 1930 తీదీన “రాకెట్” అనే ఆవిరి యంత్రముతో రైలు యాత్ర ప్రారంభమయినది.

భారత దేశములో మొదటి రైలు బండి నాలుగు వందలమంది ప్రయాణీకులతో, 14 ఏప్రిల్ 1853 తేదీన బోరిబందర్ (ముంబాయి) నుండి థానే వరకు ప్రయాణము చేసినది. ఈ రైలుబండి ప్రయాణీకులకోసం వేసిన రైలు. సామాన్లు మోసుకుని వెళ్ళే రైళ్ళు 1835 సంవత్సరములో మద్రాసు నగరానికి చేరువన వున్న చింతాద్రిపేట లో ప్రారంభమయినట్లు చరిత్ర చెపుతోంది. రాజమండ్రీ దగ్గర గోదావరి నదిపై బ్రిడ్జీ కట్టుటకు ఉపయోగపడే రాళ్ళను, సున్నము వగయిరా సామాన్లను తీసుకుని వెళ్ళుటకు వీలుగా రైలు మార్గాన్ని 1845 సంవత్సరములో నిర్మించారు. పనిచెయ్యటానికి మనుషులు వున్నా, వారికి అందించాల్సిన సరుకులను తగినంతగా సరఫరా చెయ్యకపోతే ఏ ప్రాజెక్ట్ అయినా కుంటుపడుతుంది. వస్తువులను తొందరగా రవాణా చెయ్యాలి అంటే వేగముగా పోయే రైళ్ళు కావాలి.

**భారత దేశంలో అతివేగముతో పోయే రైళ్ళ పరిస్థితి**: రైలు మార్గాలన్నీ 1947 సంవత్సరం వరకు, అంటే భారత దేశానికి స్వతంత్రం వచ్చే వరకు కంపెనీ వారి చేతుల్లోనే ఉండేవి. ఎప్పుడయితే స్వతంత్రం వచ్చిందో, నైజాము రైల్వే వంటి సంస్థానాల రైలు మార్గాలన్నీ “ఇండియన్ రైల్వేస్ “ గా మార్పు చెందాయి. ప్రైవేటు కంపెనీల బదులు ప్రభుత్వమే రైలు మార్గాలను నడిపాయి. లాభము వచ్చినా, నష్టము వచ్చినా ప్రభుత్వమే భరించేది. దేశ ప్రగతికి రైల్వేల అవసరమును ప్రభుత్వము గుర్తించి లాభము రాకపోయినా కొత్త రైలు మార్గములను నిర్మించింది. వేగముగా వస్తువులు ఆయా ప్రదేశాలను చేరుకోవాలంటే రైళ్ళు వేగముగా నడవాలి. అందువల్లనే రైల్వే శాఖ వారు వస్తువుల రవాణా కోసము ప్రత్యేక రైలు మార్గాలను (dedicated freight corridors) నిర్మించాలని తీర్మానించారు. అలాగుననే ప్రయాణీకుల కోసము వేగముగా పోయే “రాజధాని” ఎక్స్ ప్రెస్ ను “దురంతో” ఎక్స్ ప్రెస్ రైళ్ళను ప్రారంభించినది. న్యూ ఢిల్లీ నుండి సికింద్రాబాదుకు పోవు “రాజధానీ” ఎక్సుప్రెస్సు రైలు గంటకు 77 కిలోమీటర్ల వేగంతో పోతుంది. అదే ప్రయాణము “దురంతో”రైలులో చేస్తే 1658 కిలోమీటర్ల దూరం 21 గంటల 5 నిమిషాలలో చేయవచ్చు. భారత దేశంలో అతివేగముతో పోయే రైళ్ళ ప్రస్తుత పరిస్తితి ఇది.




**Asalatha "Asha" Vikuntam**

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

**విదేశాలలో అతివేగముతో పోయే రైళ్ళ పరిస్థితి** : అతివేగంతో పోయే రైళ్ళు అంటే గంటకు కనీసం 200 కిలోమీటర్లు ప్రయాణించాలి. ప్రస్తుతము జపాను దేశములో "షిన్కాన్సేన్ ఎన్"7 రైళ్ళు గంటకు ౩౦౦ కిలోమీటర్ల వేగముతో, ఫ్రాన్సు దేశములో "టిజివి" (ట్రైన్ అ గ్రాండ్ వితెస్సె) వారు "టిజివి డూ ప్లెక్స్" రైలును ప్రవేశపెట్టి గంటకు 320 కిలోమీటర్ల వేగంతో, అమెరికాలో ఎంట్రాక్స్ వారు "అసేలా ఎక్సుప్రెస్సు" ను గంటకు 241 మైళ్ళ వేగంతోను, కొరియాలో "కేటిఎక్స్-II" అనే రాలు గంటకు ౩౦ కిలోమీటర్ల వేగంతోను "వేలరోరుస్" రైలును రష్యా దేశంలో గంటకు 250 కిలోమీటర్ల వేగంతోను పోయే రైళ్ళను ప్రవేశ పెట్టారు. "జాతీయ అతివేగ రైలు సంస్థ చట్ట ముసాయిదా" (The National High Speed Rail Authority Bill) ను రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టాలని భారత ప్రభుత్వం ఆలోచిస్తోంది. వీలు అవుతుందా లేదా (feasibility study) అన్నది తెలుసుకోవడానికి విదేశీ సంస్థలకు కాంట్రాక్టు ఇచ్చింది.

అతివేగం గా పోయే రైళ్ళు రావాలని మనం అందరం కోరుకుంటాం కాని ఇది సాధ్యమా? కాకినాడ పోర్టు రైల్వే స్టేషన్ నుండి తిరుపతి పోయే పాసింజరు రైలు ఉదయం ఏడు గంటలకు ఎక్కితే మరునాడు తెల్లవారు ఝామున రెండు గంటల ఏభయ్ నిమిషాలకి తిరుపతి చేరుకుంటుంది. ఈ రైలు 601 కిలోమీటర్ల దూరాన్ని 19 గంటల 50 నిమిషాలు ప్రయాణం చేసి 88 చోట్ల ఆగి, శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిని చేరుతుంది. తిరుపతి పోయే రైలు ప్రతీ స్టేషన్లో పాసింజరు హాల్టులలో ఆగుతుంది. సగటు వేగం గంటకు 34 కిలోమీటర్లు అంటే నమ్మగలరా? తిరుపతి దేవుణ్ణి తొందరగా చూడాలనుకునే వాళ్ళకి హాతియా-ఎస్వంతపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్సుప్రెస్సు రైలులో సామర్లకోటలో ఎక్కి 10 గంటలు ప్రయాణం చేసి తిరుపతిని చేరుకోవచ్చు. ఈ సూపర్ ఫాస్ట్ ఎక్సుప్రెస్సు రైలు గంటకు 61 కిలోమీటర్ల వేగంతోపోతుంది. ప్రపంచంలో అతివేగంగా పోయే రైళ్ళు వున్నాయి. పారిస్ నగరము (ఫ్రాన్స్) నుండి అమెస్టెర్ డాం(నెదర్ లాండ్స్) పట్టణం చేరుకోవాలంటే 749 కిలోమీటర్ల దూరం 3 గంటల 18 నిమిషాల్లో ( తాలిస్ పేరున్న రైల్లో) ప్రయాణం చేయవచ్చు. అతివేగం గా పోయే రైలు సగటు వేగం గంటకు 227 కిలోమీటర్లు. ఈ రైళ్ళలో ప్రయాణం చేసే అవకాశం నాకు లభించింది. ఈ ప్రయాణాలలో తేడా ఏమయినా కనిపించిందా?

మన రైళ్ళలో జనం కిక్కిరిసి ప్రయాణం చేస్తే, యూరపు రైళ్ళలో రిజర్వేషన్ వున్నవాళ్ళు మాత్రమే రైలు ఎక్కుతారు. రైళ్ళు రద్దీగా కనిపించవు. మరో విశేషమేమంటే ఈ దేశాల్లో సమయ పాలనకి విశేష ప్రాధాన్యమిస్తారు. రైళ్ళన్నీ చెప్పిన సమయానికి ఆ ఊళ్లకు చేరుకుంటాయి.


# Simhadri M Gupta MD

**Board Certified in Neurology since 1998**

**Trained at Mt Sinai Hospital, NY city**
**Subspecialty Neuromuscular disease**

Office Locations

2 Lincoln Highway, Suite 302
Edison, NJ 08820

81 Veronica Avenue, suite 201
Somerset, NJ

Telephone: 732-548-1770; 732-548-1778 Fax 732 548-1772

Languages: English, Telugu, Gujarati, Hindi, Kannada and other translations

# RDS Service Center

**1189 Englishtown Rd, Old Bridge, NJ 08857.**

**Complete car care or repair, Foreign and domestic cars.**

www.Andhragarage.com, PH: (732) 723-0095



**Summer car care $49.95***

Lube oil; filter change, top off fluids
Inspect hoses and belts.
Inspect battery
Tire rotation, check tread depth,
Tire pressure, Check brakes.



**Oil Change with Filter**
Includes up to 5 quarts of oil.
Free 14 point safety check.
**ONLY $19.95**

**Brake Special**

2 Wheel front or rear brakes
Only $129.95*

***Most 2 wheel drive cars, 4 Wheel and hub type rotors, Ceramic pads, Resurface rotors extra.**


**ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు:** అతివేగంగా రైళ్ళు పోవాలా? మెల్లగా పోతే నష్టమేమిటి? ఉదాహరణకు అస్సాం రాష్ట్రంలో వున్న దిబ్రూఘడ్ నగరం నుండి బయలుదేరి 4278 కిలోమీటర్లు ప్రయాణం చేసి కన్యాకుమారి చేరుకోవాలి అంటే నాలుగు రాత్రులు గడపాలి. మొత్తము 85 గంటల 40 నిమిషాలు ప్రయాణం చెయ్యాలి. అంటే సగటు వేగము గంటకు 52 కిలోమీటర్లు. ఈ ప్రయాణమే భారత దేశంలో పెద్దది. కన్యాకుమారి నుండి వుద్యోగం చెయ్యడానికి దిబ్రూఘడ్ చేరుకోవలేనంటే నాలుగు రాత్రులు ప్రయాణం చెయ్యాలా? అస్సాం ప్రజలు ఆపదలో వుంటే దక్షిణ దేశం వారు వెళ్లి సహాయం చెయ్యాలంటే 85 గంటల 40 నిమిషాలు ప్రయాణం చెయ్యాలా? సైనిక రవాణా కోసము. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినపుడు సత్వర రవాణా కావాలి అనుకుంటాము. అందువల్లనే అతివేగంగా పోయే రైళ్ళు కావాలి.

**బోలెడంత ఖర్చు:** అతివేగంగా పోయే రైళ్ళు కావాలి అంటే బోలెడంత ఖర్చు పెట్టాలి. అతివేగంగా రైళ్ళు పోవడానికి మార్గాన్ని భూగర్భంలో నిర్మించాలంటే కిలోమీటరు కు రెండువందల తొంభయి కోట్ల రూపాయలు, భూమి మీద ఎత్తుగా కట్టిన నిర్మాణానికి నూట నలభయ్ కోట్ల రూపాయలు, నేలమీద నిర్మించడానికి యాభయ్ కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందట. దేశ రాజధాని న్యూఢిల్లీ నుండి ఆల్వార్. మీరట్, పానిపట్ పట్టణాలకు గంటకు 225 కిలోమీటర్ల వేగంతో పోయే రైళ్ళను వేస్తారు. తిరువనంతపురం నుండి ఎర్నాకుళంలకు వేగంగా పోయే రైలు మార్గానికి 40,000 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. పూణే–ముంబాయి– అహ్మదాబాద్ కు వేగంగా పోయే రైళ్ళ నిమిత్తం కేవలం 50,000 కోట్ల రూపాయలు మాత్రం ఖర్చవుతుంది. కలకత్తా నుండి హల్దియాకు అతి వేగంగా పోయే 135 కిలోమీటర్ల రైలు మార్గాని ఎల్లా వెయ్యాలో స్పెయిన్ దేశానికి చెందినా సంస్థలు నిర్ధారణ చేసి గవర్నమెంట్ కు రిపోర్ట్ ఇచ్చాయి. హైదరాబాద్ – విజయవాడ – చెన్నైలకు కూడా వేగంగా పోయే రైళ్ళను వేస్తారు. ఇన్నివేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన తరవాత, పెట్టిన పెట్టుబడి లో ఎంత తిరిగి వస్తుంది. తగిన ఆదాయం వస్తుందా? తగిన ఆదాయము రాకపోయినా అతి వేగంగా పోయే రైళ్ళ వలన జాతీయ సమస్యలకు పరిష్కారం ఉంటుందా? అక్షరాస్యత తక్కువగా వున్న మనదేశంలో అతివేగం గా పోయే రైళ్ళను నిర్మిస్తే వాటిని మనం సరిగా వుపయోగించుకోగలమా? ఎ.సి. టూ టైర్ బోగీల్లో కూడా బొద్దింకలు కనిపిస్తూన్నాయి అంటే ఇటు ప్రయాణీకులు, అటు రైల్వే అధికార్లూ బాధ్యులు కారా? మద్రాస్-సదరన్ మహారాష్ట్ర రైల్వే (MSM) వారి రైళ్ళలో ప్రయాణం చేసెన రోజుల్లో నేను గమనించినదేమిటంటే రైల్లో ఖాళీ లేకపోతె టిక్కట్లు అమ్మేవారు కాదు. ఈ రోజు రైల్లో ఖాళీ వున్నా లేకపోయినా టిక్కట్లు అమ్ముతున్నా

రు. రిజర్వేషను కంపార్ట్ మెంట్ లో ఖాళీ లేకపోతె వెయిటింగ్ లిస్టు పెట్టి టిక్కట్లు అమ్ముతున్నారు. ఒక రైలు పూర్తిగా నిండితే మరో రైలును ఎందుకు నడపరో అర్ధము కాదు. ఈ రోజుల్లో ప్రజా ప్రతినిధులు విమానాల్లో ఎక్కి ప్రయాణం చేస్తున్నారు కాని మహాత్మా గాంధీ గారిలా రెండో తరగతిలో ప్రయాణం చెయ్యడం లేదు. అందు వల్ల రెండో తరగతి ప్రయాణీకుల సమస్యలు పట్టించుకునే వాళ్ళు లేరు.

**"మిషన్ మోడ్" కావాలి**: నిరక్షరాస్యులు అయిన ప్రయాణీకులు , బాధ్యతారహితంగా పనిచేసే ఉద్యోగులు వున్నంతకాలం రైళ్ళలో ప్రయాణీకులకు సదుపాయాలు కరువవుతాయి. అటువంటి రోజుల్లో అతి వేగంగా పోయే రైళ్ళను ప్రవేశపెడితే ప్రమాదాలు , నష్టాలు రావా? మనదేశంలో సమర్ధులయిన పరిశోధకులు, ఇంజినీర్లు వున్నారు. రోదసి నౌకలను అంతరిక్షంలో కి పంపగల సామర్ధ్యం, శక్తి యుక్తులు మన శాస్త్రజ్ఞులకు వున్నాయి. వారి శక్తి యుక్తుల ను ఉపయోగించకుండా, విదేశీ సంస్థలకు "అతి వేగంగా పోయే రైళ్ళను" ఎల్లా ప్రవేశ పెట్టాలో తెలుసుకోవటానికి వందల కోట్ల రూపాయలను ఫీజు గా చెల్లించాలా? "గుడ్డిలో మెల్ల" అన్నట్లు, ఇటీవల రైల్వే బోర్డు వారు ఖర్గపూర్లో వున్న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో "అతివేగంగా పోయే రైళ్ళు" గురించి పరిశోధన చెయ్యమని మెమొరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ కుదుర్చుకున్నారు. కమిటీలను వేసారు. అంతేకానీ "ఇది నువ్వు సాధించాలి" (మిషన్ మోడ్) అని ఎవరినీ నియమించలేదు. ఎందువలన? విదేశీ సంస్థలు ఇచ్చే లంచాలకు అలవాటు పడిన నాయకులు స్వదేశీ సంస్థలకు అతివేగంగా పోయే రైళ్ళు నిర్మాణం అప్పగిస్తే ఏమి లాభమో చెప్పండి.

**సీనియర్ సిటిజెన్ కన్సిషన్**: గుర్గావ్ నుండి "సెంట్రల్ సెక్రటేరియట్" కు కొత్తగా వేసిన మెట్రో రైలులో ప్రయాణం చేసాను. అత్త్యుత్తమ పద్ధతిలో నిర్మించిన మెట్రో రైలు అది. ఎంతో సుందరం గా వుంది. వయసులో పెద్దవారికి టిక్కట్టు ధరలో "సీనియర్ సిటిజెన్ కన్సిషన్" ఇమ్మని మెట్రో రైలు **వారికి** వుత్తరం వ్రాసాను. ఆనాటి మేనేజింగు డైరెక్టర్ అయిన శ్రీ శ్రీధరన్ గారు సమాధానమిస్తూ "అప్పు చేసి మెట్రో రైలు నిర్మించాము. అప్పు తీరే వరకు కన్సిషన్ ఇవ్వలేము" అని వ్రాసారు. ఇది సబబే అనిపించింది. ఇప్పుడు మనం వేల కోట్ల రూపాయలు అప్పుతెచ్చి "వేగముగా పోయే రైళ్ళ"ను అప్పును ఎప్పుడు తీరుస్తాము? మన వృద్ధులకు సీనియర్ సిటిజెన్ కన్సిషన్ ఇచ్చి వికలాంగులకు, పిల్లలకు తగిన రీతిలో టిక్కట్ ధరలను ఎప్పుడు నిర్ణయించగలం?

**అం ఆద్మీ సంగతేమిటి?** ఏదయినా యాత్ర చేద్దామని మనసులో అనుకున్నా సామాన్యుడు( అం ఆద్మీ) విమానము ఎక్కలేడు. కన్యాకుమారిలో వున్నవాడు కాశీ నగరం పోలేడు. సామాన్యుడికి అందుబాటులో వున్నది రైలు ఒక్కటే. పూర్వము కాలినడకన యాత్ర చేసినప్పుడు దారిలో ఆగి, వంట చేసుకుని తిని, ప్రయాణము సాగించేవారు. మరి ఇప్పుడో? రైలులో పొయ్యి పెట్టడానికి లేదు. రైల్వే వారు అమ్మే భోజనం తిందామంటే అది లోపలకి వెళ్ళదు. అందువల్ల రాత్రి పడుకుంటే పొద్దున్నకి చేరేలా రైలు ప్రయాణం వుండాలి. కొన్ని వేల కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన "అతివేగ రైలు మార్గములో" ప్రయాణం చెయ్యాలి అంటే టికట్ ధరను పెంచాలి. ఈ ధరలను సామాన్యుడు (అం ఆద్మీ) భరించగలడా? ఇప్పటికే వస్తువుల ధరలు చుక్కలు చూస్తున్నాయి. ఆ వస్తువులను అతివేగంగా పోయే రైళ్ళలో రవాణా చేస్తే వాటి ధరలు మరింత పెరగవా? కొత్త రైలు మార్గానికి అయ్యే ఖర్చు తగ్గాలి అంటే మనం మన ఇంజినీర్ల శక్తి యుక్తుల్ని ఉపయోగించుకోవాలి. మనవారిని ఆయా సంబంధిత విషయాలపై పరిశోధన చేయమని పురిగొల్పాలి. ఈ విషయంలో ఈ మధ్యన కొంత పురోగతి కనపడు తోంది. లక్నోలో రైల్వే శాఖ వారి ఆధ్వర్యం లో "రిసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్" వారు రైళ్ళపై పరిశోధన చేస్తున్నారు. కాన్పూర్ లో వున్న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వారికి రైళ్ళపై పరిశోధన చేయమని బడ్జెట్ లో నిధులు కేటాయించారు. అయితే "అతివేగంగా పోయే రైళ్ళ" ను నిర్మించే పూర్తి బాధ్యతను మన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వారికి ఎందుకు ఇవ్వరాదు? కొత్త రైళ్ళలో, రైలు మార్గాల్లో మార్పు చెయ్య వలసి వస్తే మన వాళ్ళు తక్కువ ఖర్చుతో చెయ్యగలరు. అదే పనిని మనం విదేశీ సంస్థలకు ఇస్తే రైలు మార్గాన్ని వెయ్యడానికి అయిన ఖర్చుకన్న మార్పులకే తడిసి మోపెడవుతుంది. స్వదేశీ పరిజ్ఞానాన్ని కాదని విదేశీ విజ్ఞానాన్ని కోరుకోవటం లో మర్మమేమిటి?

**పులినిచూసి**: మనము ఏమి కోరుకుంటున్నాము? అతివేగంగా

పోయే రైళ్ళను. మన దేశం లో మన ఇంజనీర్లు తయారుచేసిన నమూనాలతో అతివేగంగా పోయే రైళ్ళను నిర్మించాలి. విదేశీ సంస్థలకు కాంట్రాక్టులు ఇవ్వరాదు. ఎందుకంటే మార్పులు, చేర్పులు చెయ్యడానికి గానీ, మరమత్తులు చెయ్యడానికి గానీ మన వాళ్ళు తాయారు చేసిన రైళ్ళు , మార్గాలు అయితే చవక గా పని పూర్తీ అవుతుంది. అదే విదేశీ సంస్థలయితే విదేశీ ఇంజినీర్లను పిలవాలి. బీదలు ఎక్కువగా వున్న మనదేశంలో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి "వేగముగా పోయే రైలు మార్గము"లను ఇప్పుడు నిర్మించాలా? ఇప్పుడున్న రైలుమార్గములో సగటు వేగము గంటకు 55 కిలోమీటర్లు. ఇది రెట్టింపు చేసే ప్రయత్నంలో మనం రైలు పట్టాలను మార్చాలి. అందుకు తగిన ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని పరిశోధన చేసి సాధించాలి, పెంచుకోవాలి. కొత్త రైలు మార్గం పై వెచ్చించే ఖర్చులో పదిశాతమైనా పరిశోధననిమిత్తం ఖర్చు చెయ్యాలి. అప్పుడే మనకు నమ్మదగిన, పరిజ్ఞానం లభిస్తుంది. అంత వరకూ "పులిని చూసి నక్క వాత పెట్టుకున్న"ట్లు చైనా వారు, ఫ్రాన్సు వారు మరో అమెరికా వారూ అతివేగంగా పరిగెత్తే రైళ్ళను ప్రవేశ పెట్టేరు కదా, మనం కూడా ఎందుకు పప్రవేశ పెట్ట రాదూ? అనుక్కోవడం మూర్ఖత్వం.

| సంవత్సరం | రహదారి | రిమార్క్స్ |
|---|---|---|
| *1550* | వేగన్ వేస్ | జర్మనీ దేశములో కర్రతో నిర్మించిన రైళ్ళను గుర్రాలతో లాగే బళ్ళు. |
| *1789* | ఫ్లాం-జెడ్ చక్రాలు(Flaged wheels) | విలియం జేస్సుప్ మొదట ఫ్లాం-జెడ్ వున్న చక్రాలు ప్రవేశ పెట్టేడు. |
| *1814* | ఆవిరి యంత్రము | జార్జి స్టీవెన్ సన్ ఆవిరి యంత్రాన్ని స్టొకన్-డార్లింగ్టన్ రైల్వే లైన్లో ప్రవేశ పెట్టాడు. |
| *1821* | పాసింజర్ రోడ్ లోకోమోటివ్ | జులిఎస్ గ్రిఫ్ఫిత్స్ మొదటి పెటెంటును పొందాడు |
| *1837* | విద్యుత్తు తో నడిచే రైలు ఇంజను | రాబర్ట్ డేవిడ్ సన్ మొదటి ఎలెక్ట్రిక్ లోకొమొటివ్ కనిపెట్టాడు. |
| *1835* | సామాన్లు మోసుకొని పోయే రైలు | మద్రాసు కి చేరువనున్న చింతాద్రి పేట లో ప్రారంభము. |
| *1853* | భారతదేశంలో మొదటి రైలుబండి | బోరి బందరు నుండి థానే వరకు ప్రయాణము. |
| *1947* | భారతదేశ స్వతంత్రం | ప్రైవేటు కంపెనీల సంస్థానాల రైళ్ళు కలయిక , భారతీయ రైల్వే ఆవిర్భావం |
| *1988* | వేగముగా పోయే మొదటి రైలు | న్యూఢిల్లీ–భోపాల్ శతాబ్ది ఎక్స్ ప్రెస్. సగటు వేగము గంటకు 93 కిలోమీటర్లు. |
| *2009* | దురంతో రైలు | గమ్యం దాకా ఎక్కడా ఆగదు. సగటు వేగం గంటకు 110 కి.మీ. కిలోమీటర్లు. |

పట్టిక : రైలు రహదార్ల ప్రగతి: ( about.com మరియు వికీ పీడియా వారి సౌజన్యంతో )

## అమెరికాలో తెలుగు సాహిత్యం

**డా . తన్నీరు కళ్యాణ్ కుమార్, తెనాలి**

ఈనాడు ప్రపంచం నలుమూలలా తెలుగువారున్నారు. యావత్ తెలుగువారందరినీ మూడు వర్గాలుగా విభజించవచ్చు. మొదటి వర్గం స్వదేశాంధ్రులు - అనగా ఆంధ్రప్రదేశ్‌లో నివసిస్తున్న వారు. రెండో వర్గం రాష్ట్రేతరాంధ్రులు - అనగా భారతదేశంలోని ఇతర రాష్ట్రాలలో నివసిస్తున్న తెలుగువారు. మూడవ వర్గం విదేశాంధ్రులు - అనగా పరాయి దేశాలలో నివసిస్తున్న తెలుగువారు. తెలుగు సాహిత్య చరిత్రలో త్రిలింగ దేశాన్ని దాటి మిగిలిన రాష్ట్రాల నుండి తెలుగు సాహిత్యం కేవలం రెండు శతాబ్దాల క్రితం వెలువడింది. తంజవూరు, మధుర, పుదుక్కోట, మైసూరు నుండి వెలువడిన తెలుగు సాహిత్యాన్ని రాష్ట్రేతరాంధ్ర సాహిత్యమనవచ్చు. అట్లే వివిధ దేశాలలోని, వివిధ రాష్ట్రాలలోని తెలుగువారు సృజించే సాహిత్యాన్ని విదేశాంధ్ర సాహిత్యమని అనవచ్చు. ఆంధ్రదేశం దాటి, ఇతర తెలుగేతర ప్రాంతాల్లో నివాసం ఏర్పరచుకున్న వారిని ప్రవాసాంధ్రులని అనవచ్చు. ఇట్టి ప్రవాసాంధ్రుల జీవితాలను గూర్చి, ఆయా ప్రాంతాల విషయాలను గూర్చి వ్రాయబడేది ప్రవాసాంధ్ర సాహిత్యం. ప్రవాసాంధ్ర సాహిత్యం గత యాభై ఏళ్ళుగా బొంబాయి, మద్రాసు, బెంగుళూరు, ఢిల్లీ నగరాల నుండి వెలువడుతుంది. కవనశర్మ, సోమంచి యజ్ఞన్న శాస్త్రి, అంబల్ల జనార్ధన్, కోశీభట్ల వేణుగోపాల్, పాలెపు బుచ్చిబాబు మొదలైన ఎంతో మంది ప్రవాసాంధ్ర రచయితలు రచనలు చేసారు, చేస్తున్నారు. అట్లే అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, సింగపూర్, యూరోప్, మలేషియా లాంటి దేశాల్లో తెలుగు సంఘాల ద్వారా తెలుగు సాహిత్య సేవ జరుగుతున్నది. కొన్ని చేవ్రాత పత్రికలతో మొదలుపెట్టి, ఈనాడు వెబ్ పత్రికల దాకా ఎన్నో పత్రికలు ప్రవాసాంధ్ర సాహిత్యాన్ని ప్రోత్సహిస్తున్నాయి.

తరతరాలుగా ఎందరో తెలుగువారు మాతృదేశాన్ని వదిలిపెట్టి ఇతర దేశాలకు వలసవెళ్ళారు. ఇప్పటికి వెళ్తున్నారు. బర్మా, మలేషియా, ఫిజీ, దక్షిణాఫ్రికా, సింగపూర్ మొదలైన దేశాలకు వెళ్ళి అక్కడ స్థిరపడిన తెలుగువారి అనుభవాలు, అనుభూతులు, వారు ఎదుర్కొన్న కష్టనష్టాలను గూర్చి నేటి తరం వారు తెలుసుకోవడానికి ఎలాంటి ఆధారాలు లేవు. అందుకు ప్రధాన కారణం ఆయా దేశాలలో స్థిరపడిన తెలుగువారు సాహిత్య రూపంలో తమ చరిత్రను పదిలపరచకపోవడమే. ఒకవేళ ఆయా దేశాలలో తెలుగు సాహిత్యం వెల్లివెరిసినా అదంతా కాలగర్భంలో కలిసిపోయి వుండవచ్చు. నేటి భౌగోళిక ప్రాధాన్యాన్ని బట్టి తెలుగు రచయితలు అమెరికాకు వలసవెళ్ళినా మాతృభాషను మర్చిపోకుండా, అక్కడి పరిస్థితులకు అనుగుణంగా తెలుగు సాహిత్యాన్ని సరికొత్త పద్ధతులలో రూపొందించిన కారణంగా వారికి, వారి రచనలకు తెలుగు సాహితీ చరిత్రలో ప్రత్యేక స్థానం, గుర్తింపు ఉంటుందనుటలో ఏమాత్రం సందేహం లేదు. అమెరికాలో వెలువడే సాహిత్యాన్ని **అమెరికాంధ్ర సాహిత్యమ**నుట సమంజసము. అమెరికా తెలుగు సాహిత్యం రాశి పరంగా తక్కువగానే ఉన్నప్పటికీ వాసిలో ఎంత మాత్రం తీసిపోదని చెప్పవచ్చు.

1. ప్రారంభదశ: 1960లలో అప్పుడే అమెరికా గడ్డపై అడుగుపెట్టిన తెలుగువారు ఆ కొత్త వ్యవస్థలో ఇమడలేక విపరీతమైన మానసిక, శారీరక ఒత్తిళ్ళకు లోనై సాహిత్యం జోలికిపోలేదు. వీరికి చదవాలన్న ఆసక్తివున్నా దానికి కావలసిన తీరుబాటు దొరికేది కాదు. సాహితీ సృజన చేయాలనే ఉత్సాహం ఏమూలనోవున్నా, తమ రచనలకు తక్షణ ప్రేరణనిచ్చే వాతావరణం లేదు. ఐతే 1970 ప్రాంతంలో ఈ పరిస్థితులు మారి సాహిత్య సృజనకు సానుకూలమైన వాతావరణం ఏర్పడింది. దీనికి కారణాలు - 1960లలో కంటే 1970లలో తెలుగు వాళ్ళకి అమెరికాకి రాకపోకలు పెరిగాయి. వైద్య, సైన్సు రంగాలలో ని వారు అమెరికాకు వచ్చి కాలు నిలదొక్కుకోవడం మొదలైంది. మరీ ముఖ్యంగా వైద్య రంగంలో వున్న వారికి బయటి సమాజంలో సంబంధాలు తప్పనిసరి కావున ఆ సంబంధాల సంఘర్షణ చెప్పాలన్న తపన కొంతమందిని రచనలవైపు మళ్ళించింది. బయటి జీవితం కేవలం బయటి విషయాలకే పరిమితం కాదు. అది వ్యక్తి యొక్క మానసిక జీవితాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. దీనికి సంబంధించిన సంఘర్షణ ఈ దశలో ఎక్కువగా కనిపిస్తుంది. ఈ సంఘర్షణ తమ భాషను, సంస్కృతిని బలంగా గుర్తు చేస్తుంది.

*పత్రికలు:* 1960 ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ పత్రికల శీర్షికల్లో ప్రచురించిన **మా అమెరికా జీవితం** లాంటి వ్యాసా లలో విదేశాంధ్ర రచనలు ప్రారంభమయ్యామని చెప్పవచ్చు. పెమ్మరాజు వేణుగోపాలరావు గారి సంపాదకత్వంలో శ్రీ గవర సాన సత్యనారాయణ, శ్రీ వేమూరి వెంకటేశ్వరావు, శ్రీ వెలూరి వెంకటేశ్వరావు, స్వర్గీయ శ్రీ కందుల సీతారామశాస్త్రి ప్రభృతుల సహకారంతో 1971 సంవత్సరంలో ప్రారంభించబడి అయిదు సంవత్సరాలు నిరవధికంగా ప్రచురించబడిన **తెలుగు భాషా పత్రిక** అమెరికాలో మొట్ట మొదటి తెలుగు ప్రచురణ. ఈ పత్రిక మొదట్లో రాత పత్రికగా ప్రారంభమయి, తర్వాత మద్రాసులో యమ్. శేషాచలం కంపెనీ వారి సహాయంతో అచ్చు వేయ బడింది. ఇందులో రచనలు చాలా వరకు శాస్త్రీయ విజ్ఞానం సరఫరా చేయడానికి వ్రాయబడినవి. ఈ పత్రికలో రచనలు ప్రారంభించిన వారు ఇంకా ఇప్పటికీ తెలుగులో రాస్తున్నారు. వీరిలో కొందరు తెలుగులో పుస్తకాలు రాసి ప్రచురించారు కూడా. 1976-81 ప్రాంతంలో హ్యూస్టన్ నుండి వెలువడిన **మధురవాణి** తెలుగుతనానికి అగ్రతాం బూలం ఇచ్చింది. దీనికి వంగూరి చిట్టెన్‌రాజు సంపాదకులుగా వ్యవహరించారు. 1977-82ల మధ్య **తెలుగు అమెరికా** అను వారపత్రికను దండమూడి రామమోహనరావు చికాగో నుండి నడిపించారు. ఈ పత్రిక ఇంకో అడుగు ముందుకు వేసి ఆంధ్రదేశం నుండి కూడా రచనలు తెప్పించి వేయడం మొదలుపెట్టింది. కొన్ని మంచి రచనలు ఈ పత్రిక మూలంగా అమెరికాలోని తెలుగువారికి అందాయని చెప్పవచ్చు. వ్రాతలిపి, అచ్చులిపి కలిపి తయారు చేసిన పత్రిక ఇది. తెలుగు సమూహాలు బలపడే కొద్దీ ప్రతి నగరం నుండి ఒక తెలుగు పత్రిక రావడం ఈ దశలో పెద్ద మార్పు. ఇట్లు తెలుగు రచనలను వీలున్నంత వరకూ ప్రచురించే పత్రికలు 25 దాకా అమెరికాలో ఉన్నాయి. అందులో దేశ వ్యాప్తంగా వెలువడే పత్రికలు **తానా పత్రిక** (సంపాదకులు - వంగూరి చిట్టెన్‌రాజు), **అమెరికా భారతి** (సంపాదకులు - మురళి చందూరి), **తెలుగు జ్యోతి** (సంపాదకులు - కిడాంబి రఘునాథ్), **తెలుగు వెలుగు** (సంపాదకులు - వి.ఆర్. వేలూరి), **తెలుగు అమెరికా** (సంపాదకులు - దండమూడి రామమోహనరావు), కాలిఫోర్నియాలో **తెలుగు పలుకు**, అట్లాంటాలో **ఇంద్ర ధనస్సు**, దిలాదేర్‌వ్యాలీ నుండి వెలువడే **తెలుగు వాణి**, చికాగో నుండి వెలువడే **తెలుగునాడి** ఈ తరహాకి చెందినవే. లాస్ ఏంజిల్స్, డాలస్ మొదలైన నగరాలలో కూడా కొన్ని స్థానిక పత్రికలు నడుస్తు న్నాయి. ప్రతి ఏడాది జరిగే ఉత్తర అమెరికా ఆంధ్రుల కన్వెన్షన్ల సందర్భంలో ప్రచురితమయ్యే విశేష సంచికల్లో కూడా ఇక్కడి తెలుగు వారి రచనలు కన్పిస్తాయి. **రచన** అంతర్జాతీయ పత్రి కగా గత పదిహేడేళ్ళ పైగా హైదరాబాదు నుండి వెలువ డుతుంది. ప్రవాసాంధ్ర సాహిత్యాన్ని చక్కగా ప్రోత్సహిస్తున్న మంచి పత్రిక ఇది. అమెరికా ఆంధ్రుల రచనలు ఆంధ్రదేశపు పత్రికల్లో కూడా నేడు ప్రచురించబడటం గమనించవచ్చు. ఇంటర్నెట్ సౌకర్యాలు వాడుకుంటూ హైటెక్ పద్ధతిల్లో రెండునెలలకొకసారి వెలువడే ***ఈమాట*** వెబ్ మేగజైన్ (కె.వి.యస్. రామరావు, విష్ణుభొట్ల లక్ష్మన్న, కొంపెల్ల భాస్కర్) టెక్సాస్ నుండి వెలువడుతుంది. 1998 అక్టోబరులో స్థాపించిన


For the if in life®
Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance
Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance
MetLife®
One Blue Hill Plaza, 2nd Floor
P.O Box 1666, Pearl River, NY 10965
www.joseph.metlife.com
Tel. : 845-620-3115
Cell. : 845-323-3666
Get a Quote FREE
George Joseph
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378
Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.
L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

ఈ వెబ్ మేగజీన్‌కు కె.వి.యస్.రామారావు గారు సంపాదకులు. కథ, కవిత్వం, వ్యాసాలు, పుస్తక సమీక్ష మొదలైన అంశాలతో వెలువడే ఈ సంచికలలో ఎక్కువగా విదేశాంధ్రుల రచనలే కన్పిస్తాయి. **ఈవారం** (భాస్కర్) వెబ్‌సైట్ కూడా ప్రముఖుల తెలుగు రచనలను అందిస్తుంది. **రచ్చబండ** అనే న్యూస్ గ్రూప్‌లో విమర్శనాత్మక చర్చలలో చాలామంది ప్రముఖులు పాల్గొంటారు. ఇందు కొన్ని రచనలు కూడా ప్రచురించ బడతాయి. సాహిత్యపరమైన సమాచారాన్ని కూడా ఈ రచ్చ బండలో పాల్గొనేవారు అందిస్తారు. ఈ విధమైన సాహితీసేవ మెచ్చదగినది. వీటన్నింటిలోనూ ముఖ్యంగా పేర్కొనవలసిన పత్రిక కిరణ్ ప్రభ సంపాదకత్వంలో వస్తున్న **కౌముది**అందమైన రంగు రంగుల చిత్రాలతో , ఉన్నత సాహితీ పరిమళాలతో, అమెరికా రచయితల - ఇతర దేశాల రచనలతో పాటూ, అటు ఇండియా రచయితల రచనలతోనూ నెలనెలా చక్కని సాహిత్యాన్ని అందిస్తుంది. రాత పత్రికల రచనల్లో కనిపించే భావాల వూగిసలాట అచ్చు పత్రికల్లో కనిపించదు. ఇక ఆలోచనల పరంగా తాము కేవలం తెలుగు వాళ్ళం కాదని, అమెరికన్ తెలుగు వాళ్ళమనీ అనుకోవడం అచ్చు పత్రికలు వచ్చాక వెలువడిన రచనల్లో ఎక్కువగా కనిపిస్తుంది. రాత పత్రికల నుండి అచ్చు పత్రికల దాకా సాగిన ప్రయాణంలో ఇంకా చాలా ముఖ్యమైన అంశాలను కూడా గమనించవచ్చు. అందులో కొన్ని అమెరికన్ తెలుగు సాహిత్య వికాసాన్ని చెబుతాయి. మరికొన్ని అమెరికన్ తెలుగు సాహిత్య సాంస్కృతిక క్రమాన్ని వివరిస్తాయి. అచ్చు పత్రికలు రావడం, అమెరికాలో తెలుగు సంఘాలు ఏర్పడటం దాదాపుగా ఒకే దశలో జరిగాయి. అచ్చు పత్రికలు అక్కడి తెలుగు రచయితల సాహిత్య జీవితంలో వైవిధ్యాన్ని పెంచితే, తెలుగు సంఘాలు ఆ సాహిత్య క్రమానికి సాంస్కృతిక వేగాన్నిచ్చాయి. సాహిత్యకృషిని ఏ ఒక్క నగరంలోని పెద్ద తెలుగు సమూహాలకో పరిమితం చెయ్యకుండా దానికి విశాలమైన వేదికను, భిన్న ప్రాంతాల్లో ప్రచారాన్నిచ్చాయి. చిన్న పట్టణాల్లో చిన్న చిన్న తెలుగు సమూహాల్లో కూడా సాహిత్య సాంస్కృతికాభిలాషను కలిగించాయి. ఐతే ఈ అభిలాష క్రమం గా సాహిత్యం కంటే ఇతర సాంస్కృతికాంశాలైన - నృత్యం, సంగీతం, చిత్రకళ వైపు మళ్ళడం ఇక్కడ గమనిం చాల్సిన మార్పు. అసలు సంస్కృతి అంటే ఇవేనేమో అనే భావన గూడుకట్టుకుంటున్న స్థితి కూడా వుంది.

*<u>నాస్టాల్జియా భావనలు:</u>* సహజంగా గతంలో జరిగిన ఒక ప్రదేశాన్ని గాని, వ్యక్తులను గాని, సంఘటనలను గాని, ఆ పరిస్థితులలో జరిగిన సంతోషం, బాధ మొదలైన సంయుక్త భావాలను పునఃశ్చరణ చేసుకోవడమే - నాస్టాల్జియా. మొదటి తరాల అమెరికన్ తెలుగువాళ్ళ మీద సామాజికంగా, సాం స్కృతికంగా అనేక ఒత్తిళ్ళున్నాయని చెప్పవచ్చు. మొదటిది వీరు సంఖ్యాపరంగా తక్కువగా ఉండటం చేత వీరి మీద నాస్టాల్జియా బలంగా పని చేయడంలో ఏమాత్రం ఆశ్చర్యం లేదు. 1970లలో వచ్చిన సాహిత్యానికి జ్ఞాపకాల తలపోతే ప్రధాన ముడి సరుకు. గతాన్ని తలుచుకొనే ప్రయత్నంలో భాగంగా వ్రాయడం ఇక్కడ కనిపిస్తుంది. ఈ సాహిత్య సం స్కృతికి నాస్టాల్జియా ముఖ్య నేపథ్యం. నేటికీ ఈతరం వారి మాటలకు, ఆలోచనలకు ఆ నాస్టాల్జియానే పునాదిగా కనిపిస్తుంది. వీరి భాష నుండి అలవాట్లవరకూ ఒక గిరి గీసుకొని ఉండటం గమనించవచ్చు. ఈతరం వారి కథల్లోగాని, ఇతర రచనల్లోగాని తొంగిచూస్తే ఈ విషయం అర్థమవుతుంది. అట్లే వారు తీసుకొనే ఇతివృత్తాల్లో తెలుగు సంస్కృతికి ఒక పరిధి గీయాలనే తాపత్రయం వీరిలో కన్పిస్తుంది. కొత్త దేశంలో తాము ఎదుర్కొంటున్న ప్రతి స్థితిని స్వదేశంలోని పరిస్థితితో బేరీజు వేసుకోవడమే గాకుండా, అట్టి పరిస్థితికి ఒకే సాంస్కృతిక విలువ వున్నట్లు భావించేవారు. అమెరికన్ తెలుగు కథలలోని పాత్రలు అక్కడ ప్రతి సన్నివేశాన్ని అర్థం చేసుకోవడానికి దాన్ని సనాతన హిందూ ధర్మంతో పోల్చు కోవడం కనిపిస్తుంది. ఈ ధోరణిలో సాగిపోయే రచనల్లోని భాషను పరిశీలిస్తే ఏమాత్రం ఇంగ్లీషు, ఉర్దూ ప్రభావం కనిపించని అచ్చ తెలుగు వాడకం కనిపిస్తుంది. అదే విధంగా స్వదేశంలో వాడే తెలుగుకు, అక్కడి తెలుగుకు ఒక విధమైన తేడా కన్పిస్తుంది. అమెరికా తెలుగు రచయిత వేలూరి వేంక టేశ్వరావు గారు ***నా భావనలో తెలుగు డయాస్పోరా*** అనే వ్యాసంలో ఈ పరిస్థితిని ఈ విధంగా చెప్పారు. ***దేశం విడిచి పెట్టాకనే దేశం బాగా అర్థమవుతుంది. దీపం క్రింద వున్నంత కాలం నీడలో తెలియదు. దీపానికి కాస్త దూరంగా వుంటేనే దీపకాంతి మన మీద బాగా ప్రసరిస్తుంది. ఇక్కడకు రాక ముందు మనలో చాలా మందిమి తెలుగు మీద, తెలుగు సాహిత్యం మీద ఏమంత శ్రద్ధ చూపించిన వాళ్ళం కాదని మళ్ళీ మళ్ళీ చెప్పక్కరలేదు. దానికి తోడు, మొదటితరం వాళ్ళం చాలా మందిమి, భౌతిక రసాయన శాస్త్రాల్లోను, ఇంజనీరింగు, మెడిసిన్‌లలోనూ పట్టభద్రులమై వచ్చిన వాళ్ళం. ఇక్కడికి వచ్చాక, మన చుట్టూ ఉన్న ఇంగ్లీషు వాతావరణం, తెలుగు పాఠం ఎప్పుడూ శ్రద్ధగా వినని మనని మరింత తెలుగు వాళ్ళని చేసింది. మనని, మరింత భారతీయులుగా చేసి దగ్గరకు రప్పించింది. తెలుగుదేశంలో ఉండగా ఎప్పుడూ తెలుగు రాయని వాళ్ళం, గట్టిగా తెలుగు చదవని వాళ్ళం, గట్టిగా తెలుగు పత్రికలు కూడా చూడని, చదువని వాళ్ళం - ఇక్కడికొచ్చాక మనకి ఇంగ్లీషు కన్నా తెలుగే బాగా వచ్చునని గుర్తించాం. మనం తెలుగులో రచయితలం, కవులం అయ్యాం.*** పై వాక్యాలను గమనిస్తే రెండు ముఖ్యమైన విషయాలు తెలుస్తాయి. ***మొదటి బలమైన కారణం:*** ఉనికికి సంబంధించిన స్పృహ, రెండవది: ఆ ఉనికికి ఒక భౌతిక రూపం స్థిరపరచాలన్న తపన. ఆ తపనకు ఒక

రూపం - భాష. కొత్త దేశంలో కొత్త సంస్కృతి, భాష కలి గించే ఒత్తిడిలో భావానికి దూరంగా మనదే అయిన సంస్కృతినీ, భాషను ఏర్పరచుకోవాలన్న ప్రయత్నం. ఏదో ఒక రూపంలో ఆ తేడాను నిలబెట్టుకోవాలన్న పట్టుదల. ఈ ప్రయత్నానికీ, పట్టుదలకీ స్వదేశంలో వస్తున్న మార్పులతో సంబంధంలేదు. ఆంధ్రదేశంలోని తెలుగువారు మాట్లాడే తెలు గులో ఇంగ్లీషు/ఉర్దూ పదాల మిశ్రమం కనిపిస్తుంది. అంతేగాని అచ్చ తెలుగు వాడకం కనిపించదు. కాని అమెరికాలోని మొదటితరం తెలుగు రచయితలు తమ రచనలను అచ్చ తెలుగులోనే చేశారు. పర భాషల్లో, పర సంస్కృతిలో మెలుగు తున్నప్పుడు ఏర్పడే కాస్మోపాలిటన్ మిశ్రమ భాషా సంస్కృతి వీరిలో కనిపించదు. కానీ ఇటీవల అనగా 1990ల నుంచి కొంత, 2000ల తరువాత ఎక్కువగా, వస్తున్న రచనలలో ఈ కాస్మోపాలిటన్ మిశ్రమ భాషా సంస్కృతి ఎక్కువగా కనిపిస్తుంది. దీన్నే డయాస్పోరా లక్షణంగా భావించవచ్చు. మొదటి, రెండు తరాల తెలుగు సాహిత్య సంస్కృతికి ఇంకా అమెరికన్ తెలుగుదనం అబ్బలేదని చెప్పవచ్చు. ఆ సంస్కృతికి గత జీవితపు తలపోతలు, వర్తమాన జీవితంలో సమన్వయించుకోలేని సంఘర్షణ, తమ సంస్కృతే విలువైందనే స్థిరాభిప్రాయం - నాటి రచనల్లో దర్శనమిస్తాయి. ఈ కారణాల వల్ల అమెరికన్ సంస్కృతి మీద ఫిర్యాదులు ఎక్కువగా వినిపిస్తాయి. **రెండో బలమైన కారణం** మొదటితరం వారికి అమెరికాలో స్థిరపడాలన్న కాంక్ష బలంగా లేకపోవడం. అక్కడి మొదటితరానికి చెందిన చాలా మంది తెలుగు వారికి అమెరికాతో కేవలం వృత్తి పరమైన అనుబంధం మాత్రమే ఉండేది. ఆ ప్రతిఫలాలే వీరి రచనల్లో, సాంస్కృతిక చరిత్రలో కన్పిస్తాయి. 1970ల రెండో దశలో అమెరికన్ తెలుగువాళ్ళు అచ్చు పత్రికలు తీసుకురావడానికి, సమాజంలో వాళ్ళు లీనమయ్యే ప్రక్రియ బలపడటానికి దగ్గర సంబంధం వుంది. అక్కడి రాత పత్రికలు సాధించిన ప్రధానమైన విజయం: అమెరికాలో తెలుగు రచనల పఠనాభిరుచిని పెంచడం. ముఖ్యంగా స్త్రీలకి ఇవి చాలా ప్రధానమైన పఠన సాధనలయ్యాయి. రాత పత్రికలు తక్కువ సంచికలే వచ్చినా, తక్కువ పేజీలే ఉన్నా వీటిని మంచి సాహిత్యాభిరుచి వున్నవారు నిర్వహించడం వల్ల వాటి ప్రభావం అక్కడి తెలుగువారిపై బలంగానే పడింది. ఈ విధంగా అచ్చు పత్రికలు తీసుకురావడానికి కావాలసిన సాంస్కృతిక వాతావరణాన్ని ఇవి సిద్ధంచేసాయని చెప్పవచ్చు. **(మిగతా వచ్చే సంచికలో)**

*** *** *** ***

**శ్రీకృష్ణ దేవరాయలు వంటి మహారాజు, కళా హృదయుడు తన మహామంత్రికి 'అప్పాజీ' అని పేరు పెట్టు కున్నాడంటే.. అప్పు ఎంత విలువనదో గ్రహించండి. ఇంగ్లీష్‌లో కూడా 'డౌన్' కంటే 'అప్' ఉన్నతమైన కాదా?( జంధ్యాల కామెడీ )**


Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

**New Patients Welcome!**

**We handle the health care needs of infants, children and adolescents.**

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

www.livingstonpediatrics.com

# SIDDHENDRA

KUCHIPUDI ART ACADEMY

Artistic Director and Founder:

Guru Swathi Gundapuneedi

Locations:

- Edison, NJ
- Balaji Temple, Bridgewater, NJ
- Sri Guruvayurappan Temple, Morganville, NJ
- Kendell Park, NJ

**Contact Details:**

**Email: Kuchipudi_usa@yahoo.com**

**Phone: (732) 429 2948**

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o, Vasant Naidu Tanna**
**287 Pinelli Drive**
**Piscataway, NJ 08854**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

*****************************************************************************************


# Shanthi Travel, Inc.

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

SATYAM SRIKONDA, PRESIDENT

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.

Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time